

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 191 | శుక్రవారం 17- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028

## చేనేత కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం



2లో



2లో

# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ పరామర్శ

### ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా

### త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష

కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు.

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?..

### కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి

- ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్
- సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి
- ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు
- పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం

వివరాలు2లో



## ఆంధ్రప్రదేశ్ మీకు క్షమాపణ చెప్పాలి

- తెలంగాణలో అమరరాజా సరికొత్త తయారీ కేంద్రం
- వైసీపీ హయాంలో అమరరాజాను తీవ్రంగా వేధించారన్న లోకేశ్
- ఏపీలో మళ్లీ కీలకపాత్ర పోషించాలని ఆకాంక్ష

2లో





# భవిషత్తులో వీజీఎఫ్ విప్లవం

- పీపీపీ ప్రాజెక్టులతోనే వేగంగా అభివృద్ధి
- ప్రతీ ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్
- నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం
- మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు
- పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల
- పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష

భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు,

మిగతా 2లో

## జపాన్ ఓపెన్‌లో సింధు జోరు.



- జపాన్ ఓపెన్‌లో హాన్ యూయేపై సింధు 21-16, 21-14తో విజయం
- కేవలం 35 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన భారత స్టార్ షట్లర్
- హాన్ యూయేపై హెడ్ టు హెడ్ రికార్డును 8-1కు పెంచుకున్న సింధు
- క్వార్టర్ ఫైనల్లో నొజోమీ ఒకుహారాతో సింధు పోటీ
- మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్- తనీషా జోడీ నిష్క్రమణ

వివరాలు2లో

# గోల్కొండలో బోనాల సందడి

2లో



### డప్పు చప్పళ్లు.. శివసత్తుల పూనకాలు.. పోతురాజుల విన్యాసాల

### గోల్కొండ అమ్మవారిని దర్శించుకున్న ఎంపి ఈటెల రాజేందర్

తెలంగాణలో బోనాల సందడి మొదలయ్యింది. హైదరాబాద్‌లో బోనాల జాతర గురువారం ప్రారంభం అయ్యింది. డప్పు చప్పుళ్లు.. శివసత్తుల పూనకాలు.. పోతురాజుల విన్యాసాల నడుమ సంప్రదాయ వస్త్రాల్లో మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని ఆలయాలకు కదిలే తరుణం వచ్చేసింది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించే బోనాల ఉత్సవాలు గోల్కొండ కోటలో ప్రారంభం అయ్యాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకల కోసం.. హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి పరిధిలోని సుమారు 3 వేలకు పైగా దేవాలయాల్లో అట్టహాసంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఆషాఢ మాస బోనాల పండుగ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ నేత ఈటల రాజేందర్ గురువారం గోల్కొండ కోటలోని శ్రీశ్రీశ్రీ జగదంబ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకుని తెలంగాణ ప్రజలందరికీ ఆషాఢ మాస బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

# ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

### సెప్టెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలతో ప్రారంభం



2లో

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే ఈ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు.

# జగన్నాథ రథయాత్రలో అపశృతి

### తొక్కిసలాటలో ఊపిరిడక ఒకరు మృతి

### వందమందకి పైగా భక్తులకు గాయాలు



2లో

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. గ్రాండ్ రోడ్డులో రద్దీ విపరీతంగా పెరగడంతో తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో ఒకరు మరణించగా 100 మందికి పైగా

# గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు
- కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ పూజలు
- వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ

2లో

గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో



## చైనాలో వరద బీభత్సం

### 39 మంది మృతి, 9 మంది గల్లంతు



- చైనాలోని గ్యాంగ్జీ ప్రాంతంలో వెల్లువెత్తిన వరదలు
- రిజర్వాయర్ తెగిపోవడంతో పెరిగిన మృతుల సంఖ్య
- జిలిన్ ప్రావిన్సులోనూ తీవ్రంగా ఉన్న వరద పరిస్థితి
- పలు నదులు ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తున్నాయని హెచ్చరిక

2లో

చైనాలో భారీ వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గ్యాంగ్జీ జువాంగ్ అటానమస్ రీజియన్‌లో కుండపోత వర్షాల కారణంగా

# సొంత పార్టీ నేతపై వేటు..



### అవినీతికి పాల్పడే మంత్రులు, ఉద్యోగులకు సీఎం విజయ్ వార్నింగ్

2లో

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

సౌర విద్యుత్ లాంటి రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్ధిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్ధంగా నడిపేందుకు అవసరమైన మెకానిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్ధిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్ధిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. వచ్చే కేబినెట్‌కు నూతన విధానంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం–వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని... సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడిదారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజి రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగంప్రభుత్వం వద్ద నిరర్ధకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పంప్డ్ స్టోరేజీ, సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కూడా పీపీపీ కింద చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గనులు, నెడ్ క్యాప్, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఉన్న విద్యార్ధుల సంఖ్యను రెట్టింపు చేసేందుకు ఆలోచన చేస్తున్నామని.. పట్టణ ప్రాంతాల్లో రహదారులకు సమీపంలోనే మినీ టౌన్‌షిప్‌లా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్ధులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లోనూ చదివేలా వీరిని తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సమీక్షకు ఆర్ధిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆ శాఖ ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, వి.వినయ్ చంద్, రోనాల్డ్ రోస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఐఅండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ పరామర్శ

అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలోని అంశాలు, సమకాలీన సామాజిక, పరిపాలనా, ప్రజా విధానాలపై పవన్ కళ్యాణ్‌తో గవర్నర్ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్ధన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు. ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

# గోల్కొండలో బోనాల సందడి

సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని అన్నారు. వందల ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సాంప్రదాయంలో వర్షాకాలం ప్రారంభమైన తర్వాత ఆషాఢ మాసంలో తెలంగాణ రాష్ట్రంలోనే తొలి బోనాన్ని కుమ్మర సమాజానికి చెందిన మహిళలు గోల్కొండ జగదంబ మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. గోల్కొండలో తొలి బోనం సమర్పించిన అనంతరం లష్కర్ బోనాలతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీ, ప్రతి ఇంట్లో బోనాలు సమర్పించే సంప్రదాయం కొనసాగుతుందని, ఆ తర్వాత గ్రామీణ ప్రాంతాల్లోనూ బోనాల వేడుకలు వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఆచారం వందల సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజలందరూ అమ్మవారికి బోనం సమర్పిస్తూ.. అమ్మా.. పిల్లలను, పెద్దలను, మమ్మల్ని చల్లగా చూడు.. సుఖసంతోషాలతో జీవించే భాగ్యం కలిగించమని ప్రార్థిస్తారని ఈటల అన్నారు. భూతల్లి కరుణతో వ్యవసాయం, వ్యాపారాలు సుభిక్షంగా సాగాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని భక్తులు మొక్కులు చెల్లిస్తారని చెప్పారు. గోల్కొండ బోనాల జాతర కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను సజీవంగా అందించే మహత్తర ఉత్సవమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో కుమ్మర సోదరులు, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఈ పండుగను ఘనంగా నిర్వహించడం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని అన్నారు. ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుఖశాంతులు, సస్యశ్యామలతతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు–2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు–2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు–2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

# ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు.

ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.


# జగన్నాథ రథయాత్రలో అపశృతి

గాయపడ్డారు. వెంటనే స్పందించిన సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, రద్దీ విపరీతంగా పెరగడంతో ఓ వ్యక్తికి ఊపిరాడక స్పృహ తప్పిపోయినట్టు తెలిసింది. వెంటనే ఆ వ్యక్తిని పూరీ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు అయితే, ఈ విషయంపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మరోవైపు, రద్దీ ఎక్కువైన ప్రాంతంలోని మిగిలిన వారిని సహాయక సిబ్బమది తక్షణం తరలించారు. సుమారు 120 మందిని ఆసుపత్రిలో చేర్చినట్టు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన నేపథ్యంలో రద్దీ నియంత్రణకు అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టినట్టు సమాచారం. ప్రపంచప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథుడి రథయాత్ర లక్షల మంది భక్తుల మధ్య గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే.

# గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు



కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కళాకారుల కోరిక మేరకు మంత్రి సురేఖ ఈరగోల చేతిలో ధరించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాడ బోనాల ఉత్సవాల బుక్ లెట్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరపున రూ. 11 లక్షల చెక్కును ఇరువురు మంత్రులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో హైదరాబాద్ లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల సమర్పణతో ఎల్ నినో ప్రభావం తగ్గి, భూతల్లి శాంతించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. బోనాల ఉత్సవాల్ని పురస్కరించుకుని పెద్ద దేవాలయాలతో పాటు, చిన్న చిన్న దేవాలయాలకు కూడా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆషాడ బోనాల ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సంతోషంగా అమ్మవార్లను దర్శించుకుని వెళ్ళేలా సకల ఏర్పాట్లను చేసినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



# చైనాలో వరద బీభత్సం

సంభవించిన వరదల్లో 39 మంది మరణించగా, మరో 9 మంది గల్లంతయ్యారని చైనా అధికారులు గురువారం వెల్లడించారు. ఈ ప్రాంత రాజధాని నానింగ్‌లో ఒక రిజర్వాయర్ కట్ట తెగిపోవడం వల్ల కూడా ప్రాణనష్టం పెరిగిందని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు మీడియా సమావేశంలో తెలిపారు. మరోవైపు, ఈశాన్య చైనాలోని జిలిన్ ప్రావిన్సులోనూ వరద పరిస్థితి తీవ్రంగా ఉంది. 'బావి' తుపాను ప్రభావంతో ఈ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మంగళవారం ఇక్కడ వరద హెచ్చరిక స్థాయిని లెవెల్–×ు నుంచి లెవెల్–×××కి పెంచారు. జిన్హువా వార్తా సంస్థ ప్రకారం, సోంగువా నదిలో 2026లో ఇదే మొదటి భారీ వరదగా అధికారులు నమోదు చేశారు. హుయిఫా నదికి ఉపనది అయిన మీహె నదిలో చరిత్రలో ఎన్నడూ లేనంత పెద్ద వరద సంభవించింది. హుయిఫా నది మొత్తం ప్రమాదకర స్థాయికి మించి ప్రవహించే అవకాశం ఉందని, నదుల ఉప్పొంగు, కొండచరియలు విరిగిపడటం, చిన్న రిజర్వాయర్లకు ప్రమాదం వంటి ముప్పులు పొంచి ఉన్నాయని అధికారులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా, వాయవ్య చైనాలోని షాన్సీ, శాన్జీ ప్రావిన్సులలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చైనా జలవనరుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దీనివల్ల ఎల్లో నదితో పాటు దాని ఉపనదులైన వెయ్, ఫెన్, ఖిన్ నదులలో నీటిమట్టాలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, రిజర్వాయర్ల భద్రతను పటిష్ఠం చేసుకోవాలని, ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# సొంత పార్టీ నేతపై వేటు..

**తన ప్రభుత్వంలో లంచాలకు, అవినీతికి తావు లేదన్న విజయ్**

**ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని వెల్లడి**

**అవినీతికి పాల్పడేవారికి రెండో ఛాన్స్ ఉండదని స్పష్టీకరణ**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పాలనా దృక్పథం ఏంటో మరోసారి చూపించారు. అవినీతి, అధికార దుర్వినియోగంపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తన ప్రభుత్వంలో లంచాలకు, అవినీతికి తావులేదని... తప్పు చేసిన వారికి రెండో అవకాశం ఉండే ప్రసక్తే లేదని ఈరోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజలకు పూర్తి పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని చెప్పారు.సొంత పార్టీ నేతపైనే వేటు: ఇటీవల తమిళనాడు వెల్ఫేర్ అసోసియేషన్ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా జాయింట్ సెక్రటరీ వీరాస్వామి (టీవీకే పార్టీ) లంచం తీసుకుంటున్నట్లు ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీనిపై తీవ్ర రాజకీయ విమర్శలు రావడంతో... విజయ్ ఏమాత్రం ఉపేక్షించకుండా ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని పదవుల నుంచి తక్షణమే తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అనంతరం పోలీసులు కూడా వీరాస్వామిని అరెస్ట్ చేశారు. ఇటీవల కరూర్‌లో జరిగిన ప్రజాసభలో విజయ్ మాట్లాడుతూ ప్రజలకు కొండంత భరోసా ఇచ్చారు. "ఎవరైనా లంచం అడిగితే నిర్భయంగా 'ఇవ్వను' అని చెప్పండి. మీ వెనుక నేను ఉంటాను. ఒకవేళ ఇంకా ఒత్తిడి చేస్తే... ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న విజయ్ మా వెన్నంటి ఉన్నాడని ధైర్యంగా చెప్పండి" అంటూ ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడానికి తాము కట్టుబడి ఉన్నామని... ప్రజల సహకారంతోనే ఈ మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సొంత పార్టీ కీలక నేతపైనే కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా... అవినీతి విషయంలో తాను ఎంత కఠినంగా ఉంటానో విజయ్ చెప్పకనే చెప్పినట్లయింది.

# చేనేత కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం

**జాతీయ చేనేత దినోత్సవం వేళ ప్రభుత్వ కానుక**

**నేతన్నకు భరోసా పథకం కింద రూ. 25 వేల ఆర్థిక సాయం**

**55 వేల మంది చేనేత కార్మికులకు నేరుగా లబ్ధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం వేళ అదిరిపోయే కానుక అందించేందుకు సిద్ధమైంది. ఆగస్టు 7వ తేదీన 'నేతన్నకు భరోసా' పథకాన్ని అమలు చేసేందుకు చేనేత, జౌళి శాఖ శరవేగంగా కసరత్తులు చేస్తోంది. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఈ పథకం కింద ఏడాదికి రూ. 24 వేలు ఇచ్చేవారు. అయితే, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతన్నల కష్టాలను గుర్తించి, దానికి మరో రూ. 1,000 అదనంగా జోడించి... ఈ ఏడాది నుండి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం బడ్జెట్‌లో ఏకంగా రూ. 250 కోట్లను సర్కార్ కేటాయించింది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి: రాష్ట్రవ్యాప్తంగా సుమారు 55 వేల మంది అర్హులైన చేనేత కార్మికులకు ఈ పథకం ద్వారా నేరుగా లబ్ధి చేకూరనుంది. సొంతంగా చేనేత మగ్గం కలిగి ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి ఈ స్కీమ్ వర్తిస్తుంది. అయితే, నిబంధనల ప్రకారం కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ ఆర్థిక సహాయం అందుతుంది. కేవలం మగ్గం ఉన్నవారికే కాకుండా... రాట్నం వడకడం, నూలుకు రంగులు అద్దడం వంటి అనుబంధ పనులపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలాంటి వారు రాష్ట్రంలో దాదాపు 10 వేల మంది వరకు ఉంటారని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ మీకు క్షమాపణ చెప్పాలి

తెలంగాణలో అమరరాజా గ్రూప్ సరికొత్త తయారీ కేంద్రాన్ని (గిగా ఫ్యాక్టరీ) ప్రారంభిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఆ సంస్థకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరరాజా సంస్థ ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. అమరరాజా అధినేత, మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కు ఆయన బహిరంగంగా క్షమాపణలు చెప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జగన్ హయాంలో సొంత రాష్ట్రంలోనే ఎంతో ఆదరణ, ప్రోత్సాహం దక్కాల్సిన అమరరాజా వంటి దిగ్గజ సంస్థ తీవ్ర వేధింపులకు గురైందని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వేధింపుల కారణంగానే ఆ సంస్థ ఏపీ వదిలి పక్క రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. "గత ప్రభుత్వ దుందుడుకు చర్యల వల్ల జరిగిన నష్టానికి గానూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీకు క్షమాపణ చెప్పాలి" అంటూ అమరరాజా సంస్థ అధినేత, మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌ను ఉద్దేశించి లోకేశ్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారిందని లోకేశ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో అమరరాజా గ్రూప్ చేపట్టబోయే విస్తరణ పనుల్లో ఆంధ్రప్రదేశ్ మళ్లీ కీలక పాత్ర పోషించాలని, ఇక్కడ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆకాంక్షించారు.

**లోకేశ్ సోషల్ మీడియా పోస్టు ఇలా...** "జయదేవ్ గల్లా, ఆంధ్రప్రదేశ్ మీకు క్షమాపణ చెప్పి తీరాలి. గత నాలుగు దశాబ్దాలుగా అమరరాజా, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విజయగాథల్లో ఒకటిగా మాత్రమే నిలవలేదు. అది మన రాష్ట్రానికి అంతకుమించి ఎంతో చేసింది. ప్రపంచ స్థాయి తయారీ పరిశ్రమను సృష్టించింది, వేలాది మందికి ఉద్యోగాలు కల్పించింది, చిత్తూరు జిల్లా పేరును, ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో మీ సంస్థ ఎదుర్కొన్న వేధింపులు నిజంగా జరగకూడనివి. సొంత రాష్ట్రంలో పరిశ్రమ పెట్టి, అభివృద్ధి చేయాలనుకున్న ఒక పారిశ్రామికవేత్తకు ప్రోత్సాహం లభించాలి కానీ, బెదిరింపులు కాదు. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన ఒక కంపెనీ, తన తదుపరి వృద్ధి కోసం మన రాష్ట్ర సరిహద్దులు దాటి చూడాల్సి రావడం నన్ను వ్యక్తిగతంగా ఎంతో బాధిస్తోంది. మేము ప్రజల నమ్మకాన్ని తిరిగి నిలబెడుతున్న ఈ తరుణంలో, నేను మీకు ఒక విషయం స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను: ఆంధ్రప్రదేశ్ మరోసారి పరిశ్రమలకు, వ్యాపారాలకు అనుకూలమైన రాష్ట్రంగా మారింది. అమరరాజా ప్రస్థానంలో అతిపెద్ద, అత్యంత విజయవంతమైన అధ్యాయాలు దాని ప్రయాణం ప్రారంభమైన ఈ రాష్ట్రంలోనే లిఖించబడతాయని నేను ఆశిస్తున్నాను. మా తలుపులు, మా హృదయాలు మీ కోసం ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి. తెలంగాణలో మీరు ఏర్పాటు చేస్తున్న కొత్త పరిశ్రమకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తన సోషల్ మీడియా పోస్టులో లోకేశ్ పేర్కొన్నారు.

# జపాన్ ఓపెన్‌లో సింధు జోరు..

భారత్ స్టార్ షట్లర్ పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నీలో అద్భుత ప్రదర్శన కొనసాగిస్తోంది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ ఐదో ర్యాంకర్ హాన్ యూయే (చైనా)పై వరుస గేమ్‌లలో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ విజయంతో టోర్నీలో భారత్ ఆశలను సజీవంగా ఉంచిన ఏకైక క్రీడాకారిణిగా నిలిచింది. ప్రారంభంలో ఇద్దరి మధ్య హోరాహోరీ పోటీ కనిపించింది. హాన్ యూయే మ్యాచ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేసినా సింధు క్రమంగా లయ అందుకుంది. కచ్చితమైన షాట్లు, దూకుడు ఆటతో ర్యాలీలపై ఆధిపత్యం చెలాయించింది. తొలి గేమ్‌ను 21–16తో సొంతం చేసుకుని మ్యాచ్‌లో పైచేయి సాధించింది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా ఆడింది. వరుసగా ఎనిమిది పాయింట్లు సాధించి 8–0 ఆధిక్యంలోకి వెళ్లింది. హాన్ యూయే కొంత పోరాడినా సింధు ఏమాత్రం తడబడలేదు. చివరకు 21–14తో రెండో గేమ్‌ను కూడా గెలిచి కేవలం 35 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించింది. హాన్ యూయేపై సింధు హెడ్ టు హెడ్ రికార్డు 8–1కు చేరింది.

ప్రపంచ పదో ర్యాంకర్‌గా ఉన్న సింధు క్వార్టర్ ఫైనల్లో జపాన్ మాజీ ప్రపంచ ఛాంపియన్ నొజోమీ ఒకుహారాతో తలపడనుంది. ప్రపంచ నంబర్ వన్ అన్ సె యంగ్ రెండో రౌండ్ నుంచి వైదొలగడంతో ఒకుహారా క్వార్టర్‌కు చేరుకుంది. మరోవైపు మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిలా–తనీషా క్రాస్టో జోడీ ఓటమితో నిష్క్రమించగా, లక్ష్యసేన్, ఆయుష్ శెట్టి, ఉన్నతి హూడా ఇప్పటికే తొలి రౌండ్‌లోనే టోర్నీ నుంచి నిష్క్రమించారు.

# జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప బ్యూరో చీఫ్, జూలై 16 నంది పత్రిక** జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్2026) కార్యక్రమం నిర్దేశిత ప్రణాళిక ప్రకారం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.గురువారం విజయవాడ నుండి ూ×= నిర్వహణ, పురోగతిపై.. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. జిల్లాలోని 18,96,231 మంది ఓటర్లకు సంబంధించిన గణన పత్రాల పంపిణీని 100 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఇప్పటివరకు 16,46,067 గణన పత్రాలను డిజిటలీకరించి, 86.81 శాతం పురోగతి సాధించినట్లు వివరించారు. ఓటర్ల వివరాల ధృవీకరణలో భాగంగా 2,50,109 మంది ఏఎస్డీ (గైర్హాజరు, మరణించిన, శాశ్వతంగా నివాసం మార్చుకున్న తదితర) ఓటర్లను పునఃపరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా 1,12,679 నో మ్యాపింగ్ కేసులు, 3,40,730 లాజికల్ వ్యత్యాసాల కేసులను గుర్తించి పరిష్కార చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఓటర్ల ఫొటోల నాణ్యత మెరుగుదల, లోపాల సవరణ, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అంశాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లాలోని ఎన్నికల నమోదు అధికారుల (ఈఆర్వోలు)తో సమీక్షించారు.లి ఈ సందర్భంగా.. ఎస్ఐఆర్ కార్యక్రమంలో మిగిలిన ప్రక్రియలను వేగవంతం చేసి, ఈ నెల 22వ తేదీలోగా జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటి సందర్శన, గణన పత్రాల సేకరణ, డిజిటైజేషన్, ఓటరు వివరాల ధృవీకరణ, పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రతి బూత్ స్థాయి అధికారితో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి ఓటరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ఈఆర్వోలు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వోలు మురళి, శిరీష, చంద్రమోహన్, చిన్నయ్య, వెంకటపతి, జాన్ ఇర్విన్, నీలమయ్య, ప్రతాప్ రెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

# నదుల అనుసందానంతో రైతాంగానికి నీరందించిన అపర భగీరధుడు చంద్రబాబు

## కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు సిటీ నంది పత్రిక** భారతదేశ చరిత్రలో రైతాంగం కోసం ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకోలేని సాహసోపేతమైన నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తీసుకున్నారనీ, దేశంలో మొట్టమొదట నదుల అనుసంధానంతో రైతాంగానికి నీరందించిన అపర భగీరదుడు చంద్రబాబునాయుడు అని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలియజేశారు. గురువారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ గతంలో 5సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వై. యస్. జగన్మోహన్రెడ్డి రైతాంగాన్ని పూర్తిగా విస్మరించారనీ, అందువల్ల రైతులు ఎన్నో రకాల ఇబ్బందుల పాలయ్యారనీ, తమకు మేలు చేకూరాలంటే ఒక్క చంద్రబాబునాయుడు తోనే సాధ్యమౌతుందనీ గత సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బి.జె.పి, జనసేన కూటమికి 164 సిట్టిచ్చి పట్టం కట్టారనీతెలియజేస్తూ, తమను ఎంతో నమ్మకంతో గెలిపించిన రైతులకు మేలు చేకూర్చేందుకు చంద్రబాబునాయుడు నదుల అనుసందానానికి నాంధీ పలికి రాష్ట్రంలో ప్రతి జిల్లాకు నీరందించేవిధంగా ప్రణాళికలను తయారు చేసుకొని ఆదిశగా అడుగులు వేశారు. గోదావరి జలాలను కూడా నదుల అనుసందానంతో ఇతర జిల్లాలకు నీరందించేందుకు పూనుకుంటున్నారనీ, గతంలో పట్టిసీమ ద్వారా నీరందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నా. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి లక్షలాది ఎకరాల భూమికి నీరందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేయుచున్నదనీ, జగన్లా రాయలసీమ ఎత్తిపోతల అంటూ కాసులకు కక్కుర్తిపడకుడా చంద్రబాబునాయుడు రైతులు పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారనీ, అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్రెడ్డి చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల కోసం పనులు మోదలు పెట్టేందుకు నిర్ణయం తీసుకుంటే జగన్మోహన్రెడ్డి రీ టెండరింగ్ పేరుతో జి.ఓ.లను రద్దు చేశారనీ అరకంగా రైతులకు తీరని అన్యాయం చేశాన ఘనుడు జగన్ అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రదాన మంత్రి మోదీ సహకారంళిత రాష్ట్రంలో పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటుంటే జీర్ణించుకోలేక జగన్మోహన్రెడ్డి లోకేష్ పైన, చంద్రబాబునాయుడు పైన తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారనీ, అయితే ప్రజల ఆదరాభిమానాలతో రాష్ట్రంచంద్రబాబునాయుడు స్థిరస్థాయిగా నిలిచిపోయారు. అయితే జగన్మోహన్రెడ్డి తనకు ఇక రాష్ట్రంలో మనుగడ కష్టంగా ఉందనీ గ్రహించి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై విమర్శలకు దిగారనీ ఇలా చౌకబారు విమర్శలకు దిగుతున్నారనీ, ఇక రాష్ట్ర ప్రజలు జగన్ నమ్మే స్థితిలో లేరనీ, జగన్కు శావ్విత రాజకీయ సన్యాసమే తప్ప మరో మార్గం లేదనీ, నిజంగా ప్రజలపై ప్రేమాభిమానాలుంటే ప్రభుత్వం చేస్తున్న అభినృద్ధికి సహకరాంచాలనీ సూచిస్తున్నా, ఒకపక్క రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించేందుకు పరిశ్రమల స్థాపనకు కృషిచేస్తుంటే దాన్ని కూడా జగన్ తప్పుపడుతున్నారంటే వారికి రాష్ట్రంలోని యువకులపట్ట ఏమాత్రం చిత్తశుద్ధి లేదనేది తేటతెల్లమౌతుందనీ, యునతు కేవలం మత్తుపానియాలకు, గంజాయికి భానిసలుగా మార్చిన జగన్కు అదే ఆలోచన తప్ప మరొకటి లేదనీ తెలియజేశారు.

# ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటనకు ఘన ఏర్పాట్లు

## సభా ప్రాంగణాన్ని పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షురాలుగుడిసె ఆది కృష్ణమ్మ





**కర్నూలు సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, గ్రామీణ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 25వ తేదీన కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలంలో ప్రతిష్మాత్మక "సంజీవని" కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ముఖ్యమంత్రి పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ , ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి , కర్నూలు ఆర్డీవోతో పాటు వివిధ శాఖల అధికారులు సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజలు కూర్చునే ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, వైద్య శిబిరాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సంజీవని" కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలకు కొత్త దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సాంకేతికతకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ఆలూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి విచ్చేయడం ప్రజలకు ఎంతో గర్వకారణమని, ఈ సభను జిల్లాలోనే అత్యంత విజయవంతమైన ప్రజాసభగా నిలపాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రజలను సమీకరించి భారీ ఎత్తున సభకు తరలించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆలూరు నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలకడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే వేదికగా ఈ సభ నిలుస్తుందని అన్నారు.కర్నూలు ఆర్డీవోతో పాటు సంబంధిత శాఖల అధికారులు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు.ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం, పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేస్తున్నాయి.

# సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై ఆందోళన

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అతడి ఆరోగ్యాన్ని కాపాడాలని ఆదేశించింది. రెండు వారాలకుపైగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. దాంతో దిల్లీ హైకోర్టు జోక్యం చేసుకుంది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వ వైద్యుడి పర్యవేక్షణలో ఎటువంటి వైద్య చికిత్సలైనా అందించాలని గురువారం కేంద్రాన్ని ఆదేశించింది. ప్రతిపౌరుడి ప్రాణం అమూల్యమైంది. అలాంటి ప్రాణాలు కాపాడటానికి ప్రభుత్వాలు అన్ని ప్రయత్నాలు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. మరో 48 గంటలు ఈ నిరాహారదీక్ష ఇలాగే కొనసాగితే 59 ఏళ్ల వాంగ్‌చుక్ ప్రాణాలకు ప్రమాదం వాటిల్లొచ్చంటూ బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వాంగ్‌చుక్ గురించి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేసిన పిటిషనర్.. ఆయనకు బలవంతంగా ఆహారం అందించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. తాజా ఆదేశాలు జారీ చేసింది. 19 రోజులుగా వాంగ్‌చుక్ దీక్ష చేస్తున్నారు. ఇన్ని రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో ఆయన 9 కేజీల వరకు బరువు తగ్గారని వైద్యనిపుణులు చెప్తున్నారు.

# గ్రామాభివృద్ధికి జీపీడీపీ ప్రణాళికలే కీలకం.



**బేతంచెర్ల జూలై 16( నందిపత్రిక ).** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ )పై బేతంచెర్ల మండల స్థాయిలో గురువారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం, నిర్వహించారు.ఈ సందర్భంగా మండల డిప్యూటీ ఎంపీడీవో బి. మల్లికార్జున,ఏవో ఇద్రీస్ భాషా, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ రాజశేఖర్ రెడ్డి జీపీడీపీ ఉద్దేశ్యాలు, గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, గ్రామసభల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయం, అందు బాటులో ఉన్న నిధుల వినియోగం,అభివృద్ధి పనుల ప్రాధాన్యత నిర్ణయం వంటి అంశాలపై,అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు.జీపీడీపీ ద్వారా గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తాగునీరు,పారిశుద్ధ్యం, రహదారులు,విద్య,ఆరోగ్యం, వీధి దీపాలు,మురుగునీటి పారుదల, హరితాభివృద్ధి తదితర అంశాలకు ప్రాధాన్యమిస్తూ, గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని సూచించారు.ప్రజల భాగ స్వామ్యంతో రూపొందించిన ప్రణాళికల ద్వారానే, గ్రామాల సమగ్ర, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్లుగా (ఎమ్ఓటిఎస్) శిక్షణ పొందిన పంచాయతీ అభివృద్ధి అధికారులు ఐ.నాగప్రసాద్, రవితేజ,సునీల్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ నాయక్ వనరుల వ్యక్తులుగా వ్యవహరించి, జీపీడీపీ ప్రణాళిక తయారీ,ఆన్‌లైన్ నమోదు, కార్యాచరణ విధానం తదితర అంశాలపై పాల్గొన్న అధికారులకు శిక్షణ అందించారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు (పీడీఓలు), డిజిటల్ అసిస్టెంట్లు (డిఎఎస్ ), ఇంజినీరింగ్ అసిస్టెంట్లు (ఈఎఎస్ ) తదితర అధికారులు పాల్గొన్నారు.


# కూటమి ప్రభుత్వంలో జిల్లా అభివృద్ధి చెందుతుంది

నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి గురువారం మీడియాతో తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వల్లనే నేడు కడప జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.కడప జిల్లాపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది అన్నారు.సోలార్ ప్లాంట్ , స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం , దాల్మియా సిమెంట్ రెండవ ప్లాంట్ పనులు ప్రారంభం వలన కడప యువతకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నాము అన్నారు.2019-24 మద్య కడప జిల్లాకు పెట్టుబడులే లేవు అని తెలిపారు.కడప బిడ్డ నని జగన్ కడప వాసులతో గుంపగుత్త గా ఓట్లు వేయించుకుని మోసం చేసాడు అని తెలిపారు. గత పాలకులు కడప ను రాజకీయంగా మాత్రమే ఉపయోగించుకున్నారు అని తెలిపారు.వైసీపీ నాయకులు గట్టిగా మాట్లాడితే ఇక్కడ భయపడరు.వైసిపి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పదవిలో ఉన్న సమయంలో జమ్మలమడుగు లో ఒక్క అభివృద్ధి జరగలేదు.రామసుబ్బారెడ్డి డ్రామాలు పక్కనపెట్టి అభివృద్ధి కి సహకరించాలి అని తెలిపారు. శివారెడ్డి మరణం తరువాత రామసుబ్బారెడ్డి పదవులు ఎంజాయ్ చేస్తున్నాడు అంతే ,ఆయనకు జమ్మలమడుగు అభివృద్ధి పట్టదు అని తెలిపారు.దాల్మియా వారితో స్థానికులకు న్యాయం జరిగేలా పకడ్బందీగా నిబంధనలు ఉన్నాయి అన్నారు.అందులో భాగంగా ముందుగానే దాల్మియా వారు ఐదు కోట్లు ఫండ్ ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, బొమ్మి చెట్టు చంద్రశేఖర్, నజీముద్దీన్, తిరుమలేష్, యాల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్

## రహదారి ప్రమాదాల నివారణకు

## "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగానిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేస్తూ, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నారు.కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు.కర్నూలు నగరంలో కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు , ఏటీఎంల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఓటర్స్ ఎనిమి రేషన్ ఫారాలు పూర్తిచేసే హెల్ప్ డెస్క్ క్యాంపు 19 వార్డులో ప్రారంభం :: సిపిఐ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ నగరంలోని 19 వ వార్డు నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్విరాన్మెంట్ ఫారంస్ పూర్తిచేసే హెల్ప్ డెస్క్ క్యాంపును గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి ప్రారంభించడం జరిగినది 19వ వార్డులోని ఎవరైనా బిఎల్ఓ ల నుండి ఎన్విరాన్మెంట్ ఫారమ్స్ పొంది ఉండి ఫారాన్ని పూర్తి చేయడానికి రాని వారికి గణేష్ నగర్ లోని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ ఆటో స్టాండ్ దగ్గర హెల్ప్ డెస్క్ క్యాంపును ప్రారంభించాం ఎవరైనా ఇప్పటిదాకా అప్లికేషన్లు పూర్తి చేయడానికి రాకపోతే తక్షణమే హెల్ప్ డెస్క్ క్యాంపు ను సంప్రదించాలని ఈ క్యాంపు ఈ నెల 24వ తారీఖు వరకు కొనసాగుతుందని ఉదయం ఏడు గంటల నుండి 12 గంటల దాకా సాయంత్రం నాలుగున్నర గంటల నుండి ఏడు గంటల దాకా హెల్ప్ డెస్క్ సహాయం అందిస్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్ నగర కార్యవర్గ సభ్యులు భద్రకుమార్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ శాఖ నాయకులు మల్లేష్ రాజశేఖర్ పార్థసారథి కొట్టాల శాఖ కార్యదర్శి సుధాకర్,కుమార్ రాజా,సురేంద్ర,యాకోబు దస్తగిరి,శీను,నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# క్రైస్తవ ఆస్తులను కాపాడండి

## రమణమూర్తి పై జరిగిన మతోన్మాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

### కామనూరు శ్రీనివాసరెడ్డి..



**నంది ప్రతినిధి, జులై 16, కడప జిల్లా.** కడప నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకుడు కాంగ్రెస్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమణమూర్తి పై జరిగిన మతోన్మాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సమాజంలో శాంతి సామరస్యాలకు భంగం కలిగించే ఇలాంటి మతోన్మాద చర్యలు ఏమాత్రం అంగీకార యోగ్యం కావ నారు. మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, భయంతో లను సృష్టించి హింసాత్మక ఘటనలను, ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు అందరూ ఏకగ్రీవంగా ఖండించాలని పిలుపునిచ్చారు. దాడికి గురైన బాధితులను తక్షణమే న్యాయం చేయాలని ఈ సంఘటనకు పాల్పడిన బాధ్యులపై చట్టప్రకారం పఠించిన తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో శాంతి సామరస్యాల ను పరిరక్షించేందుకు అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో కే. వీ. పీ ఎస్ జిల్లా అధ్యక్షులు రఘు తదితరులు పాల్గొన్నారు

## పసుపు సాగులో యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ పై అవగాహన సదస్సు...

### ఉద్యాన అధికారి,మైదుకూరు.




**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి** ఖాజీపేట మండలం, నాగసానిపల్లె గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో గురువారం పసుపు సాగుపై రైతుశిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి వీ. హరిప్రసాద్ , కె.వి కె ఊటుకూరు ఉద్యాన శాస్త్రవేత్త మానస,ఉద్యాన అధికారి మైదుకూరు సి.రామకృష్ణ పాల్గొన్నారు. జిల్లా ఉద్యాన అధికారి బిందుసేద్యం, సేంద్రియ ఎరువుల వాడకం,ఎత్తు మడుల పద్ధతుల గురించి వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త మానసగారు పసుపు సాగులో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం,కలుపు నివారణ,జీవన ఎరువుల ప్రాముఖ్యత మరియు దుంపకుళ్ళు ,దుంప పుచ్చు నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉద్యాన శాఖ అధికారి ఉద్యాన శాఖ ద్వారా అందు రాయితీల గురించి,వెదురు సాగు గురించి, వివరించారు. ఈ కార్యక్రమంలో నాగసానిపల్లి గ్రామ ఉద్యాన సహాయకురాలు ఐ.జ్యోష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## జూలై 30. తేదీ చలో జిల్లా కలెక్టరేట్.

## కార్మికులకు కనీస వేతనచట్టం అమలు చేయాలి



**బేతంచెర్ల జులై 16 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పాలిష్ ఫ్యాక్టరీ లలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సర్వే చేయడం జరిగింది . పరిశ్రమలలో పనిచేసే కార్మికులందరికీ కనీస వేతనాలను అమలు చేయాలని కార్మికులకు కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులు,చట్టాలు కాపాడు కోవాలని జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య సీఐటీయూ పట్టణ అధ్యక్షులుఎస్.ఖాజా బాషా, విష్ణు నారాయణ కార్మికులందరికి పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నేడు పీజీఆర్ఎస్

**వెలుగోడు, జూలై 16 (నంది పత్రిక):** వెలుగోడు మండల కేంద్రంలో తెలుగు గంగ అతిథి గృహం నందు శుక్రవారం (జూలై 17) ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. 'వన్ కాన్స్టిట్యూయెన్సీ – ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా జరిగే ఈ కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, జిల్లా కలెక్టర్, జేసీతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన అర్జీలతో ప్రజలు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్ కోరారు.

## 5వ వార్డులో ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

### సుమారు 200 మందికి ఆరోగ్య పరీక్షలు ఉచిత మందుల పంపిణీ




**వెలుగోడు, జూలై 16 (నంది పత్రిక):** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సహకారంతో, ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా బృందం ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని 5వ వార్డు నీలతోట్ల ప్రాంతంలో గురువారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించారు. కర్నూలు శ్రీచక్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. క్యాంప్‌లో గుండె సంబంధిత ఈసీజీ, 2డీ ఎకో , కంటి పరీక్షలు, ఎముకల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మంది వైద్య సేవలు పొందగా, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ ద్వారా శ్రీచక్ర హాస్పిటల్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. షుగర్, బీపీ వంటి సమస్యలతో బాధపడేవారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గుండె పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరం నిర్వహించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు అధ్యక్షుడు ఖాజా మొహిద్దీన్, 79వ బూత్ కన్వీనర్ ఆసిఫ్ బేగ్, తైక్వాండో గౌరవ అధ్యక్షుడు నాయబ్ సయ్యద్ అసదుల్లా, సాదిక్, మేనేజర్లు రాజేష్, ధర్మేంద్ర, ఈసీజీ టెక్నీషియన్ లక్ష్మీ పార్వతి, కంటి వైద్య నిపుణులు ఫజిల్ రెహమాన్, సతీష్ పాల్గొన్నారు.




## లీజు పేరుతో క్రైస్తవ ఆస్తులను ఆక్రమిస్తున్న వారిపైచర్యలుతీసుకోవాలి

### డి హెచ్ పి ఎస్, ఇన్సాఫ్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ నగరంలో ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచిన ఎస్టీ బీసీ కాలేజ్ గ్రౌండ్ ను లీజుల పేరుతో ఆక్రమించాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి యస్ ), ఇన్సప్ కమిటీల ఆధ్వర్యంలో ఎస్టిబిసి కాలేజీ ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సీ కుమార్ అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిషన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాభిర్ బాషా, ఇన్సప్ కమిటీ నగర కార్యదర్శి అన్వర్ భాషలు మాట్లాడుతూ ఎస్ టి బి సి కాలేజ్ గ్రౌండ్ స్టేజ్ పక్కన ఉన్న గ్రౌండ్ ను కల్వరి టెంపుల్ కు చెందిన సతీష్ కుమార్ ఒక్క నెలకి లీజు పేరుతో అనుమతులు తీసుకొని కబ్జా చేయాలనే దురుద్దేశంతో శాశ్వత నిర్మాణాలుచేపడుతున్నారు , దానికి వ్యతిరేకంగా క్రైస్తవ సంస్థలు, పాస్టర్లు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ జిల్లా అధికార యంత్రాంగం కానీ ఎస్టిబిసి కాలేజీ ప్రిన్సిపల్ కానీ కల్వరి టెంపుల్ వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి లోపాయి కార్య విధానాన్ని సూచిస్తుందని కావున ఎస్టీ బీసీ కాలేజ్ ప్రిన్సిపాల్ కల్వర్ టెంపుల్ కి ఇచ్చిన లీజును వెంటనే రద్దుచేసి ఎస్ టి బి సి కాలేజ్ గ్రౌండ్ కబ్జాకు గురికాకుండా చూడాలని వారి డిమాండ్ చేశారు గతంలో అనేకమంది లీజుల పేరుతోఆక్రమించుకున్నారని అందులో భాగంగానే ఎస్టిబిసి కాలేజీ గ్రౌండ్ కనుమరుగైపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కల్వరి టెంపుల్ యాజమాన్యం వారి దగ్గరకు వచ్చే అమాయక ప్రజల నుండి వేలకు వేల డబ్బులు వసూలు చేస్తున్నారని వారు బయట ఎక్కడైనా స్థలాలు కొని ప్రార్థన స్థలాలు ఏర్పాటు చేసుకోవాలి తప్ప కర్నూలు జిల్లా ప్రజలకి ముఖ్యంగా పెద్దపెద్ద మీటింగులు, ఎగ్జిబిషన్స్, ముఖ్యంగా క్రీడా మైదానం ఉపయోగపడే ఎస్టీ బీసీ కాలేజ్ గ్రౌండ్ ని ఆక్రమించుకోవాలని చూస్తే దళిత మైనార్టీ ప్రజాసంఘాలుగా చూస్తూ ఊరుకోమని ఎస్ టి బి సి కాలేజ్ గ్రౌండ్ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి.నాగరాజు దళితుల హక్కుల పోరాట సమితి నాయకులు నల్లన బాబయ్య, మాణిక్యం, చంటి, కళాఖర్, అఖిల్ మహిళా సమైక్య నాయకురాలు ధనలక్ష్మి ఇన్సాఫ్ కమిటీ నగర నాయకులు దొడ్డి పాడు భాష పాల్గొన్నారు.




## దళిత వాడలలో సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం

### దళితుల కు స్మశానస్థలం లేకపోవడం చాలా దుర్మార్గం

### దళిత వాడలలో డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలి

### దళితుల వాడలోకి వెళ్లేందుకు ప్రధాన రహదారిని వెంటనే వేయాలి



**నంద్యాల ప్రతినిధి. జూలై 16 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో "సామాజిక శంఖారావం"లో భాగంగా పొన్నాపురం, పొన్నాపురం కాలనీలలో దళితవాడలను సందర్శించి అక్కడ ఉన్న ప్రజల సమస్యలు తెలుసుకుని అనంతరం తీవ్రంగా ఉన్న స్మశాన వాటిక సమస్యను చెప్పిన వెంటనే నాయకుల బృందం స్థలం ను సందర్శించి అక్కడి ప్రజలతో 12 మందితో "పొన్నాపురం స్మశాన పోరాట కమిటీ" వేయడం జరిగింది. అదేవిధంగా పొన్నాపురంలో ఉన్న ప్రధాన సమస్యలను ముఖ్యంగా డ్రైనేజీ కాలువలను దళితవాడకు వెళ్లేందుకు రైల్వే గేటు దగ్గర నుంచి ప్రధాన రహదారిని సిమెంట్ రోడ్డు వేయాలని రాబోయే కాలంలో ఈ కమిటీ ద్వారానే పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా అధికారులు చిన్న స్పందించకపోతే ఉద్యమాలు తప్పవని పోరాటాలకు పొన్నాపురం, కాలనీ ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, ప్రజాసంఘాల జిల్లా నాయకులు ఎం రమేష్ నాయక్ ,వీరితోపాటు బాల హుస్సేన్,వీరసేన, ఉదయ్ కుమార్,భాస్కర్, పొన్నాపురం ప్రజలు బంగారయ్య, గుండయ్య, దేవకుమార్, హరి వీరితోపాటు అక్కడి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల బృందానికి విన్నవించడం జరిగింది.

## ఎరువుల దుకాణాల లో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నంద్యాల సిటీ బ్యూరో జులై 15 ( నంది పత్రిక )** నంద్యాల మండలంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామం లో గోపాల కృష్ణ ట్రేడర్స్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ తనిఖీలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రభుత్వ యాప్ ద్వారా డి. ఎ. పి , యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా దుకాణం లో స్టాక్ రిజిస్టర్, రశీదులు, పలు ధ్రువపత్రాలు మరియు స్టాక్ నిల్వలు తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వ యాప్ ద్వారా మాత్రమే యూరియా మరియు డి. ఎ. పి ఎరువులను అమ్మాలని , డి ఎ పి , యూరియా విక్రయించే ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ డి.ఏ. పి , యూరియా అమ్మే డీలర్లు , స్టాక్ రిజిస్టర్, భౌతిక నిల్వలు తేడాలు లేకుండా నిర్వహించాలని అదేవిధంగా రషీదులు సరిగా నిర్వహించాలని అదే విధంగా డీలర్లు అందరూ ఎమ్మార్పీ ధరకు మించి ఎరువులు విక్రయించరాదనీ ప్రతీ రోజు స్టాక్ రిజిస్టర్ , స్టాక్ బోర్డు అప్డేట్ చెయ్యాలని, ఎరువులు , పురుగుమందులు కొన్న ప్రతి రైతు కి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు. ప్రతి ఎరువుల ధుఖాన యాజమానులు తప్పని సరిగా సేల్స్, మెషీన్ లో , ఫిజికల్ స్టాక్,రిజిస్టర్ స్టాక్ లు సమానంగా వుండాలని, అలాగే ఎరువుల కొనుగోలుకు ఇతర ఉత్పత్తులను (లింక్ ప్రొడక్ట్స్ ) ను బలవంతంగా రైతులకు ఇవ్వరాదనీ హెచ్చరించారు అలాగే ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మినా, రైతులకు లింక్ ప్రొడక్ట్స్ ఇచ్చినా వారిపై ఎఫ్.సి.ఓ 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని, అలాగే సదరు డీలరు లైసెన్స్ ను రద్దు చేస్తామని హెచ్చరించారు. తర్వాత మార్గ మధ్యలో పచ్చిరొట్ట పైరు అయిన జీలుగ సాగు చేసిన పొలాన్ని సందర్శించి రైతులతో పచ్చి రొట్ట పైరు యొక్క ఉపయోగాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రధాన పంట కంటే ముందుగా పచ్చి రొట్ట సాగు చేసి కలియ దున్నడం వలన నత్రజని ఎరువుల వాడకం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు గారు, మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు గారు పాల్గొన్నారు.



## ఎపి ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో టెన్త్ & ఇంటర్ అడ్మిషన్స్ ప్రారంభం.



**బేతంచెర్ల జులై 16 ( నందిపత్రిక ).** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో టెన్త్,ఇంటర్ అడ్మిషన్స్ ప్రారంభం అయినట్లు భాగ్యోదయ హైస్కూల్ బేతంచర్ల కో –ఆర్డినేటర్, సీనియర్ ఉపాధ్యాయుడు కట్టా పరమేష్ అన్నారు. గురువారం స్థానిక భాగ్యోదయ హైస్కూల్ నందు పాఠశాల లీగల్ అడ్వైజర్ నందిపల్లె నారాయణ ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " చదువు మధ్యలో మాని వేసిన వారు గృహిణులు,డ్రాప్ అవుట్ విద్యార్థులు,రెగ్యులర్ టెన్త్, ఇంటర్ ఫెయిల్ అయినవారు , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, తమ పదోన్నతుల కొరకు ఓపెన్ స్కూల్ లో చేరవచ్చని ఆయన అన్నారు. ప్రతి రెండవ శనివారము మరియు ప్రతి ఆదివారం భాగ్యోదయ హైస్కూల్ (బోయపేట పుల్లమ్మ కల్లం వద్ద ) లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు క్లాసులు ఉంటాయన్నారు. అతి తక్కువ ఖర్చు తో,సులభంగా టెన్త్,ఇంటర్ కోర్సులు పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్ కోర్సుల్లో చేరవచ్చని, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగాలకు ఈ సర్టిఫికెట్లు చెల్లుబాటు అవుతాయని, పబ్లిక్ పరీక్షలు మార్చి నెలలో రెగ్యులర్ విద్యార్థులతో పాటు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు .పూర్తి వివరాలు తెలుసుకోవడానికి పాఠశాల పనివేళల్లో భాగ్యోదయ హైస్కూల్ లో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, జ్యోతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ కళాశాల నుంచి డాక్టరేట్ ను అందుకొన్న జి. సులక్షణ



**నంద్యాల ప్రతినిధి. జూలై 16 . (నంది పత్రిక ):** నంద్యాల రాజీవ్ గాంధీ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీఎంసీఈటీ) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగానికి చెందిన అధ్యాపకురాలు జి. సులక్షణ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం నుండి పీహెచ్డీ పట్టాను విజయవంతంగా పూర్తి చేశారు. డా. కె. గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించిన ఆమె, 2026 జూలై 10న డాక్టరేట్ను సాధించారు. ఆమె పరిశోధనా సిద్ధాంతం "ఎనర్జీ ఎఫిషియెంట్ డేటా అక్యుమ్యులేషన్ అండ్ క్యూఓఎస్ ఎన్హాన్స్ రూటింగ్ ఇన్ డబ్ల్యూఎస్ఎన్ఎస్ యూజింగ్ మొబైల్ సింక్" అనే అంశంపై సాగింది. ఈ పరిశోధన వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్లలో శక్తి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడం, డేటా సేకరణను సమర్థవంతంగా నిర్వహించడం మరియు సేవా నాణ్యత ను మెరుగుపరచే రూటింగ్ విధానాల అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ డా. ఎం. శాంతిరాముడు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శివరాం, కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. జయచంద్ర ప్రసాద్ , డీన్ డా. డి.వి. అశోక్ కుమార్ , సి.ఎస్.ఈ. (డేటా సైన్స్) విభాగాధిపతి డా. బి. భాస్కర్ రావు , మరియు అధ్యాపక బృందం డా. జి. సులక్షణ ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యా, పరిశోధనా రంగాల్లో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### ఎంపిలకు కొత్త మార్గదర్శకాలు జారీ

ఈ నెల 20 నుంచి ఆగస్టు 17 వరకు అత్యంత ప్రాధాన్యంతో జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాల ను జారీ చేస్తూ అధికారిక బులిటెన్ విడుదల చేసింది. ముఖ్యంగా సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ఈసారి ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నూతన ఆదేశాల ప్రకారం.. సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యా÷–జడెట్లనూ అనుమతించరు. కేవలం సాంకేతిక ఆంక్షలకే పరిమితం కాకుండా పార్లమెంట్ ప్రాంగణంలో ప్రజాస్వామ్య యుతమైన గౌరవాన్ని కాపాడేందుకు మరికొన్ని కఠిన నిబంధనలనూ ఈ బులిటెన్‌లో చేర్చారు. పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, రాజకీయ నిరసనలు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించారు. అలాగే సభా సమయాన్ని, వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు తీసుకురావడం వంటి చర్యలను పూర్తిగా నిరాకరించారు.

# పంటల సాగులో మెలకువలు






## శాస్త్రవేత్త రమాదేవి ఏడి చెన్నయ్య..

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 16 :**ప్రస్తుత ఖరీఫ్ ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని రైతులు పంటల సాగులో మెలకువలు పాటించి నష్టాల నుంచి బయట పడవచ్చని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త రమాదేవి తెలిపారు. బండి ఆత్మకూరు మండలం అయ్యవారి కోడూరు రైతు సేవ కేంద్రంలో గురువారంరైతు శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సమక్షంలో నంద్యాల డిఆర్సి డిడి చెన్నయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎల్ నినో ముప్పుపై కేంద్ర ప్రభుత్వంతో పాటు పలువురు నిపుణులు ముందుగానే హెచ్చరించారన్నారు,ఈ క్రమంలో ఖరీఫ్ సాగు రైతులకు ఎంతో కీలకం, అని అన్నారు.ఈ సీజన్లో రైతులు ఎక్కువగా వరి,పత్తి,మొక్కజొన్న, ఆముదం, కొర్ర, సజ్జా, సోయాబిన్ పంటలను రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. అనిచ్ఛిత వాతావరణం, సకా లంలో వర్షం కురవకపోవడం, తక్కువ వర్షం వల్ల మెట్టనెలలో ప్రధాన పంటలైన వరి మొక్కజొన్న సాగుతో రైతులు నష్టాలు చవి చూసే అవకాశం ఉంది కనుక,వాతావరణ పరిస్థితుల వల్ల సవాళ్లు ఎదురైనప్పుడు రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులతో ముం దుకు సాగితే ఆరోగ్యకర పంటలు పండించడంతో పాటు మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. ఈ క్రమంలో రైతులు పంటల సాగులో నీటి సంరక్షణ, తేమ నిర్వహణ, అంతర పంటలసాగు, స్థానిక పరిస్థితులకు అనువైన ప్రత్యామ్నాయ పంటల విధానాలపై దృష్టి సారించాల్సి ఉంది అని తెలిపారు.

**అంతర పంటలతో లాభదాయకం** రైతులు ఒక సమయంలో ఒకే పంటను సాగు చేయడం వల్ల ఏటా నష్టపోతున్నారని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.వివిధ ప్రాంతాల్లో సాలినా 550 మీల్లిమీటర్లు నుంచి 1100 మీల్లిమీటర్ల వరకు వర్షపాతం నమోదవుతోంది. సరైన ప్రణాళిక అవగాహన వల్ల రెండు లేదా మూడు పంటలను ఒకేసారి సాగు చేయవచ్చునని అన్నారు.సహజ వనరులైన సూర్యరశ్మి, వర్షపు నీరు పోషకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే అంతర పంటలు వేసుకోవడం తప్పనిసరి. వాలుక అడ్డంగా దున్నడం, విత్తడం, అంతరకృషి చేయడం వల్ల వర్షపు నీరు వాలుతలంలో వ్యర్థ పోకుండా సుమారు 10 శాతం నీటి ప్రవాహ వేగం తగ్గి భూమిలోకి ఇంకిపోవడానికి అవకాశం కలుగుతుంది. నీటి ప్రవాహవేగం తగ్గడం వల్ల నేల కోతకు గురికాకుండా ఉంటుంది.

**పంట బీమా పంట నమోదు తప్పనిసరి** రానున్న వర్షబాగా పరిస్థితులలో రైతులు సాగు చేసిన పంటలను తప్పకుండా పంట నమోదు చేసుకొని ముందస్తుగా పంట బీమా చేసుకోవాలని ఏఓ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిఆర్సి ఏఓలు వెంకటేశ్వర్లు చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు నరసింహులు పలువూరు రైతులు పాల్గొన్నారు.

# వెలుగోడులో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## “వన్ మంత్ - ఫోర్ విజిట్“ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ



**నంద్యాల బ్యూరో, జులై 16(నంది పత్రిక):–** జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన “వన్ మంత్ ఫోర్ విజిట్“ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీన శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు మండలంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక“ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగోడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలతో పాటు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వెలుగోడు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి






## డిజిటలీకరణ, ఏఎస్‌డీ జాబితాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సీఈఓ సమీక్ష సకాలంలో పెండింగ్ అంశాల పరిష్కారానికి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**నంద్యాల బ్యూరో, జూలై 16(నంది పత్రిక):–** ఆంధ్రప్రదేశ్‌లో 2026 ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. అమరావతి వెలగపూడిలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణలో భాగంగా డిజిటలీకరణ, ఏఎస్‌డీ (ఆబ్సెంట్ , షిఫటెడ్ , డెడ్ ) జాబితాల తయారీ, డీఎస్‌సీఎస్ (డిస్సీసి) అనామలీస్ పరిష్కారం, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, బీఎల్‌ఓల పెండింగ్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యలను జిల్లా వారీగా తెలుసుకున్నారు. డీఎస్‌సీఎస్‌కు సంబంధించిన అనామలీస్‌ను వేగంగా పరిష్కరించాలని సూచించారు. బీఎల్‌ఓల వద్ద పెండింగ్‌లో ఉన్న (బుక్ ఎ కాల్ విత్ బిఎల్‌ఓ), ఇతర పెండింగ్ అంశాలను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ జరగని ఓటర్లను వెంటనే గుర్తించి మ్యాప్ చేయాలని, ఓటర్ల వివరాల్లో ఫోటోలు స్పష్టంగా లేకపోయినా లేదా పాత ఫోటోలు ఉన్నా వాటి స్థానంలో తాజా కలర్ ఫోటోలను అప్‌డేట్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియపై ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో బీఎల్‌ఓల వద్ద ఉన్న పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. డీఎస్‌సీఎస్‌కు సంబంధించిన అనామలీస్ సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల నమోదు అధికారులు (ఈరోస్ ), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏరోస్), బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. మ్యాపింగ్ పూర్తికాని బీఎల్‌ఓలకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించి త్వరితగతిన మ్యాపింగ్ పూర్తి చేయిస్తామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఇచ్చిన ప్రతి సూచనను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. డీఎస్‌సీఎస్ అనామలీస్, ఏఎస్‌డీ జాబితాల తయారీ, బీఎల్‌ఓ పెండింగ్ అంశాల పరిష్కారం, మ్యాపింగ్ సమస్యలు, ఫోటో అప్‌డేషన్ తదితర పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వచ్చే శనివారం మరోసారి సమీక్ష నిర్వహిస్తానని... అప్పటిలోపు గణనీయమైన పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వై.ఎస్. జగన్ ‘సీమ‘ క్యాన్సర్ గడ్డ కాదు, జగన్ దే ఎప్పటికీ రాయలసీమ అడ్డా.

**పోతారెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని వై.ఎస్ పెంచకపోతే ‘సీమ‘ ప్రాజెక్ట్ ల గతి ఏమిటి?**

**నాడు వై.ఎస్. ఉద్యమించడంతోనే ఎన్టీఆర్ ‘సీమ‘ ప్రాజెక్టులకు రూపకల్పన.**

**వై.ఎస్... వై.ఎస్.జగన్ లను లోకేష్ విమర్శించడం అవగాహనా రాహిత్యమే.**

**మంత్రి నారా లోకేష్ పై వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం ఫైర్.**




**కడప నంది పత్రిక ప్రతినిధి** వై.ఎస్.జగన్ రాయలసీమకు పుట్టిన క్యాన్సర్ గడ్డ లాంటి వాడని వైయస్సార్ కడప జిల్లా పర్యటనలో టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్,ఐ.టి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసందర్భ ప్రేలాపనలు చేయడం సిగ్గు చేటని, రాయలసీమ అభివృద్ధిని కాంక్షించి,ప్రాజెక్టులను పరుగులు పెట్టించిన అపర భగరదుడు వైయస్ జగన్ దే ఎప్పటికీ రాయలసీమ అడ్డా అని ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ చరిత్ర లో జగన్ బాహుబలి అయినందునే చంద్రబాబు, లోకేష్ లు జగన్ పేరు ఎత్తకుండా మాట్లాడే పరిస్థితి లేదని దీనిని బట్టి జగన్ అంటే వారికి ఎంత భయమో స్పష్టమౌవుతుందని వైఎస్ఆర్సిపీ రాష్ట్ర కార్యదర్శి, కనులాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి విస్పష్టంగా ప్రకటించారు. కడప నగరంలో వైఎస్ఆర్సిపీ జిల్లా కార్యాల యంలో గురువారం ఉదయం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ డా॥ వై.ఎస్.రాజ శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచాలనుకున్నప్పుడు తెలంగాణా కాంగ్రెస్ అగ్ర నేతలు పి.జనార్ధనారెడ్డి,మర్రి శశిధర్ రెడ్డి లాంటి నేతలు సొంతపార్టీలో ఉద్యమిస్తే వాటిని లెక్క చేయకుండా పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుండి 44 వేలక్యూసెక్కులకు పెంచిన దీశాలి డా॥ వై.ఎస్ అని ఆయని కొనియాడారు.కానీ... దానిని వ్యతిరేకిస్తూ, నిరసిస్తూ కోస్తాలో ప్రకాశం బ్యారేజీపై టీడిపి నేత దేవినేని ఉమా,తెలంగాణ లోని మహబూబ్ నగర్ జిల్లా లో డా॥నాగం జనార్ధన్ రెడ్డి లతో ధర్నాలు చేయించి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చ గొట్టించింది మీ తండ్రి నారా చంద్రబాబు నాయుడు అన్నది జగద్విదితమన్నారు.నాడు డా॥వై.ఎస్ పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు పెంచకపోతే రాయలసీమ ప్రాజెక్ట్ ల పరిస్థితి ఏమని ఆయన నిలదీశారు. 1983–1984వ సంవత్సరంలో నాటి పిసిసి చీఫ్ డా॥ వై.ఎస్. రాజ శేఖర్ రెడ్డి నాయకత్యం లో పోతిరెడ్డిపాడు కరువుబండ యాత్ర పెద్ద ఎత్తున చేపట్టడంతోనే రాయలసీమ కరువు పరిస్థితులు తెలుసుకుని, పరిస్థితులను గమనించి బేషజాలకు,అహంకారానికి పోకుండా నాటి ముఖ్యమంత్రి డా॥ నందమూరి తారక రామారావు రాయలసీమ ప్రాజెక్టులను ప్రకటించారని ఆయన స్పష్టం చేశారు.డా॥వై.ఎస్,వై.ఎస్. జగన్ లు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు రాయలసీమ ప్రాజెక్టులకు అత్యధిక నిధులు కేటాయించి ప్రాజెక్ట్ పనులను పరుగులు పెట్టించి ఉండక పోతే రాయలసీమ కు నీరు వచ్చేవా?అని ఆయన సూటిగా ప్రశ్నించారు. తండ్రి, కొడుకులు,వై.ఎస్, వై.ఎస్ జగన్ లు ముఖ్యమంత్రులు గా ఉండి రాయలసీమకు నీళ్ళు తెచ్చుకోలేకపోయారనటం మొగుణ్ణి కొట్టి మొగ సాల ఎక్కినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తెలుగుగంగ, గాలేరు – నగరి, ఎస్సార్ బి.సి ఆయకట్టు రైతుల ప్రయోజ నాలను పరిరక్షించడంతోపాటు, రాయలసీమ, నెల్లూరు జిల్లాల దాహార్తిని తీర్చడం కోసం శ్రీ శైలంలో 800 అడుగుల నుంచి రోజుకు 3 టి.యం సి ల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువన కాలువలోకి ఎత్తి పోసేలా వై.ఎస్.జగన్ రాయల సీమ ఎత్తి పోతల చేపట్టటం‘ సీమ ‘ పట్ల ఆయన కున్న చిత్త శుద్ధి కి నిదర్శనమని ఆయన కొనియాడారు.కానీ... వై.ఎస్. జగన్ చేపట్టిన ఎత్తిపోతలను కూటమి నేతలు వ్యతిరేకించడం సిగ్గుచేటుని, ‘సీమ‘ను గురించి మాట్లాడే నైతిక హక్కు లోకేష్ లేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కుదిరిన చీకటి ఒప్పందశీతోనే ‘సీమ‘ ఎత్తి పోతలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపివేశారని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం తో వారి ‘ సీమ‘ వ్యతిరేకత బహిర్గత మైందని ఆయన ధ్వజమెత్తారు.కర్నాటకలో ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచినా, అప్పర్ భద్ర అనుమతులను చంద్రబాబు అడ్డుకోకపోవడంతో తుంగభద్ర డ్యాంపై ఆధార పడ్డ హెచ్చెల్సీ,ఎల్లెల్సీ, కె.సి. కాలువ ల ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థకమైంది వాస్తవం కాదా? అని ఆయన నిలదీశారు.వాస్తవాలను వక్రీకరిస్తూ,వై.ఎస్, వై.ఎస్. జగన్ ల పై విషం చిమ్మడం చంద్రబాబు,లోకేష్ కు పరిపాటిగా మారిందని ఆయన నిశితంగా విమర్శించారు.‘సీమ‘ రైతాంగాన్ని సర్వనాశనం చేసి, నీతులు చెప్పడం వై.ఎస్, వై.ఎస్ జగన్ పై విషం చిమ్మడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.చంద్రబాబు, లోకేష్ లకు ‘సీమ‘ రైతాంగం,ప్రజలు తగిన సమయం లో బుద్ధి చెప్పడం ఖాయమని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

# తమిళ భక్తులతో కిట,కిట లాడిన శ్రీ జగజ్జనని దేవాలయం.



**దేశంలో ఎక్కడా లేనివిధంగా సంప్రదాయాలు పాటిస్తున్నారు.**

**అమ్మవారి దర్శన భాగ్యం పూర్వజన్మ సుకృతం.**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 15 ( నంది పత్రిక )**నంద్యాల పట్టణం లోని శ్రీ జగజ్జనని అమ్మవారి ఆలయంలో తమిళ భక్తులతో కిట కిట లాడింది. నంద్యాల పట్టణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. ప్రపంచంలోనే రెండో శ్రీ జగజ్జననీ దేవాలయంగా విరాజిల్లుతున్న నంద్యాల శ్రీ జగజ్జననీ నగర్ ఆలయంలో ఆషాఢమాస పుట్టింటి పట్టుచీర సారె మహోత్సవాలు రెండవరోజు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నెల రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.ఈ నేపథ్యంలోనే తమిళనాడులోని మోరాయి,తిరువళ్ళూరు,పల్లిపట్టు,తిరుత్తణి ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తులు అమ్మవారికి సారె సమర్పించేందుకు ప్రత్యేకంగా నంద్యాలకు చేరుకున్నారు. డప్పుల మోతలు, మంగళ వాయిద్యాలు, భజనలు, అమ్మవారి నామస్మరణల మధ్య భారీ శోభాయాత్ర నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భక్తులు భక్తి పారవశ్యంలో కోలాటాలు ఆడుతూ, జై జగజ్జననీ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ శోభాయాత్రను చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో తలలపై పట్టుచీరలు, సారె పళ్లెలు, పసుపు, కుంకుమ, పండ్లు, కొబ్బరికాయలు, పూలతో కూడిన నైవేద్యాలను మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయానికి చేరుకున్న అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి పుట్టింటి పట్టుచీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దర్శనం, ప్రసాద పంపిణీ, తాగునీరు, అన్నప్రసాదం వంటి సౌకర్యాలను విస్తృతంగా కల్పించారు. ఆషాఢమాసంలో అమ్మవారికి పుట్టింటి నుంచి పట్టుచీర, సారె సమర్పించడం అత్యంత పవిత్రమైన ఆచారంగా భక్తులు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా మొక్కులు తీర్చుకునేందుకు, కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని కోరుతూ వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. నెల రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా తమిళ భక్తులు మాట్లాడుతూ ప్రసరసాదనల్లో చూసి మొదటి సారి శ్రీ జగజ్జనని అమ్మవారికి పుట్టింటి పట్టు చీరే, సారే తీసుకొచ్చామన్నారు.అమ్మవారి విరాట్ స్వరూపం దివ్యమంగళ మనోహరమైన ఆ మహా తల్లి నీ దర్శించుకోవడం పూర్వ జన్మసుకృతం అన్నారు.అమ్మవారి దివ్య మంగళ స్వరూపం గొప్ప అనుభూతిని కలిగించిందన్నారు.ప్రధానంగా ఆలయంలో భక్తులు సంప్రదాయ దుస్తులతో ప్రవేశం మంచి నిర్ణయం అన్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు మూడు పూటలా ఒక్క పైసా కూడా తీసుకోకుండా కడుపునిండా ప్రసాదం పెట్టడం ఎక్కడా చూడలేదన్నారు.దేవాలయంలో భక్తులకు దర్శనం,కుంకుమార్చన అన్ని ఉచితంగా చేయడం ఎక్కడ చూడలేదన్నారు.భక్తులు సైతం దేవాలయానికి భారీ విరాళాలు ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీ జగజ్జనని అమ్మవారి స్వరూపం చూస్తుంటే పక్కకు పోవాలనే ఆలోచనే ఉండదన్నారు.ప్రపంచంలోనే రెండవ దేవాలయమైన ఈ దేవాలయం గురించి తమిళనాడులో అందరికీ తెలిసేవిదంగా చేస్తామని పేర్కొన్నారు.



# వర్షంకోసం ప్రార్ధనలు

**కొత్తపల్లి – నంది పత్రిక :** ఖరీఫ్ సీజన్ మొదలై రెండు నెలలు కావస్తుంది. అయిన కూడా ఇప్పటివరకు సరైన వర్షాలు లేవు. దీంతో వేసిన పంటలు వాడుతున్నాయి. దీంతో గురువారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ప్రజలు దర్గాలకు బిందెలతో నీటిని తీసుకువెల్లి పోసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గ్రామస్థులు బోరింగ్లనుంచి నీటిని తీసుకొని గ్రామంలోని వీధుల వెంట డ్రమ్స్ సందడి చేస్తూ దర్గాలకు చేరుకొని బిందెలతో నీటిని పోసి ప్రార్థనలు చేసి, దర్గాల వద్ద టెంకాయలు కొట్టి వర్షాలు పడాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో రఫీ, రమేష్ ,గోపాల్, రబ్బానీ, మూర్తుజవలి , శివ, గఫార్,లు పాల్గొన్నారు



# పోరుమామిళ్ల పెద్ద చెరువు అడుగంటింది

**దిక్కుతోచని స్థితిలో 6 వేల ఎకరాల ఆయకట్టు రైతులు**

**తెలుగుగంగ బ్రహ్మసాగర్ నుంచి వెంటనే నీరు విడుదల చేయాలి**

**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి**

**పోరుమామిళ్ల, జూలై 16 (నంది పత్రిక ):** రాయలసీమలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చెరువుల్లో ఒకటైన కడప జిల్లా పోరుమామిళ్ల పెద్ద చెరువు పూర్తిగా అడుగంటిపోవడం వేలాది మంది రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాభావ పరిస్థితులతో పాటు చేపల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా చెరువులోని నీరంతా వృథాగా పోవడంతో సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టు ప్రమాదంలో పడిందన్నారు. ఈ చెరువుపై ఆధారపడి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నార్లు పోసుకున్న రైతులు ఇప్పుడు పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు.

**చేపల కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రైతులకు తీవ్ర నష్టం** రైతుల ఆరోపణల ప్రకారం, చెరువులో చేపల పెంపకం చేపట్టిన కాంట్రాక్టర్ తన చేపల వేట కోసం చెరువులోని నీటిని బయటకు వదిలేయడంతో సాగునీరు పూర్తిగా తగ్గిపోయిందన్నారు. దీనిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఒక కాంట్రాక్టర్ లాభపడగా వేలాది మంది రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

**సాగు సీజన్ ప్రారంభంలోనే సంక్షోభం** మే నెల నుంచే రైతులు నార్లు పోసుకుని సాగుకు సిద్ధమయ్యారని, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నాట్లు పూర్తయ్యాయని, మరికొన్ని ప్రాంతాల్లో నారు ముదిరి నాటుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే చెరువులో పెద్ద తూము వద్ద మాత్రమే కొద్దిపాటి నీరు మిగిలి ఉందని, అది కూడా మరో 20 రోజుల వరకు మాత్రమే సరిపోతుందని చెప్పారు. మిగిలిన తూముల పరిధిలోని రైతులకు వారం నుంచి పది రోజులకు మించి నీరు అందే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

**తాగునీటికీ తీవ్ర ఇబ్బందులు** చెరువు పూర్తిగా ఎండిపోవడంతో భూగర్భ జలాలు కూడా గణనీయంగా పడిపోయాయని తెలిపారు. సాగునీరు లేకపోవడమే కాకుండా గ్రామాల్లోని బోర్లలో తాగునీరు కూడా అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. పోరుమామిళ్లతో పాటు కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లోని చెరువులు కూడా నీరు లేక వెలవెలబోతున్నాయని పేర్కొన్నారు.

**తెలుగుగంగ నీటి విడుదలే పరిష్కారం** ప్రభుత్వం వెంటనే స్పందించి తెలుగుగంగ బ్రహ్మసాగర్ జలాశయం నుంచి నీటిని విడుదల చేయాలని చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. దీనివల్ల సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని అన్నారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ఆ పనులు పూర్తయితే వరికుంట్ల, ఇటుగుల్లపాడు, గంగనపల్లి, బాలాయపల్లి, తెల్లపాడు, తడుకు తదితర వెనుకబడిన గ్రామాలకు కూడా సాగునీరు అందుతుందని తెలిపారు.



## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసిన ఏపీ రాష్ట్ర నేతలు, టిడిపి ముఖ్య నాయకులు



**నందిపత్రిక –ప్యాపిలి** విజయవాడలోని కేంద్ర గ్రామీణాభివృద్ధి సమాచార సాంకేతిక శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నివాసంలో పలువురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, టిడిపి ముఖ్య నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నాయకులు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీలో మల్లే ఈశ్వర్ వడ్డెర (ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్) చల్లా అనుదీప్ కుమార్ (జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు టిడిపి రాష్ట్ర యువ నాయకులుశ్రీ సయ్యద్ అక్బర్ వలి టిడిపి మైనారిటీ సెల్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి పగడాల రాజేష్ ఐ టి డి పి ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ కుళ్లాయి స్వామి మేకలంటి రాజు మన్నెపు రాజేష్ తదితరులు ఉన్నారు. ఈ భేటీలో భాగంగా పలు సామాజిక, ప్రాంతీయ అభివృద్ధి అంశాలపై మంత్రి గారితో నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, తెలుగు రాష్ట్రాల ప్రగతికి కేంద్ర మంత్రిగా శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. ప్రజల పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు పార్టీ బలోపేతానికి యువత, సీనియర్ నాయకులు అంతా కలిసికట్టుగా పనిచేయాలని, నిరంతరం ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

## చిత్రలేఖన పోటీలో జీబీఎం విద్యార్థినికి మొదటి బహుమతి.

**ఘనంగా అంతర్జాతీయ పాముల దినోత్సవం**






**వెలుగోడు, జూలై 16, నంది పత్రిక:** సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్ స్మృతి వనంలో అంతర్జాతీయ పాముల దినోత్సవాన్ని నాగార్జునసాగర్శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్‌ఎస్‌టీఆర్) సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మకూరు డివిజన్ స్థాయిలో విద్యార్థులకు చిత్రలేఖన, క్విజ్ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖన పోటీలలో వెలుగోడు పట్టణానికి చెందిన జీబీఎం పాఠశాల విద్యార్థి ఎస్. ముసద్దిఖ బాను ప్రథమ స్థానం సాధించగా, బైర్లూటి పాఠశాల విద్యార్థి సుష్మ ద్వితీయ స్థానం, వెలుగోడు లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థి ఆఫిఫా తృతీయ స్థానం పొందారు. క్విజ్ పోటీలలో వెంకటాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం దక్కించుకున్నారు.విజేతలకు అటవీ శాఖ అధికారులు ఎస్.జెడ్.ఏ తాహెర్, జాకీర్ చేతుల మీదగా మొమెంటోలు, నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మరియు సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ అధికారి ఇద్రిస్ మాట్లాడుతూ, సృష్టిలో ప్రతి జీవికి సమాన హక్కు ఉందని పేర్కొన్నారు. పాముల్లో ఎక్కువ శాతం విషరహితమైనవేనని తెలిపారు. వానాకాలంలో పాములు ఇళ్లలోకి రావడం సహజమని, భయంతో వాటిని చంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాములను చంపడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని హెచ్చరించారు.అదేవిధంగా నాగుపాము, జెర్రిపోతు, రక్తపింజర, పూడుపాము, నీరుగట్టు పాముల వంటి వివిధ రకాల పాములను చూపిస్తూ వాటి లక్షణాలను వివరించారు.విద్యార్థుల్లో ఉన్న అపోహలను నివృత్తి చేస్తూ శాస్త్రీయ అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి మరియు పర్యావరణంపై అవగాహన పెంపొందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ సిబ్బంది ఇస్మాయిల్, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఆధ్యాత్మిక వైభవంగా తొలి ఇస్కాన్ శ్రీ జగన్నాథ రథయాత్ర





**నంద్యాల సిటీ బ్యూరో జులై 15 ( నంది పత్రిక )** పూరీ జగన్నాథుని రథయాత్రను తలపిస్తూ నంద్యాలలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక వైభవంగా సాగింది. స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ప్రారంభమైన జగన్నాథుడు, బలదేవుడు, సుభద్రా దేవి రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. హరినామ సంకీర్తనలు, భజనలు, గోవింద నామస్మరణతో నంద్యాల వీధులు మార్మోగాయి.రథయాత్ర పద్మావతి నగర్, టీటీడీ రోడ్, జీవీ మాల్, శ్రీనివాస్ సెంటర్, సంజీవ్ నగర్ గేట్ మీదుగా సాగి ఆర్.ఎస్. రోడ్డులోని సౌజన్య కళ్యాణ మండపం వద్ద ముగిసింది. మార్గమధ్యంలో అడుగడుగునా భక్తులు స్వామివారికి హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. శ్రీమాన్ మధురేశ్ ప్రభు నిర్వహించిన 'జగన్నాథ లీల కథ' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారికి 56 రకాల వంటకాలతో మహాభోగం సమర్పించారు. అనంతరం వేలాది మంది భక్తులు నేతి దీప హారతి సమర్పించి, నిర్వాహకులు అందరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంద్యాలలో ఇస్కాన్ శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి స్థల దానం లేదా ఆర్థిక సహాయం అందించాలని ఆలయ ప్రతినిధులు దాతలకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం జరిగిన ఆధ్యాత్మిక సభలో వక్తలు శ్రీ జగన్నాథ రథయాత్ర విశిష్టతను వివరించారు. భక్తులు జగన్నాథుని కృపను మూడు విధాలుగా పొందవచ్చని తెలిపారు. రథం వెళ్లే సమయంలో ఎగిరే ధూళి మనపై పడటం, రథ తాడును స్పర్శించడం, భగవంతుని కరుణా కటాక్షం పొందడం ద్వారా జగన్నాథుని అనుగ్రహం లభిస్తుందని పేర్కొన్నారు. రామాయణంలో శ్రీరాముడికి అత్యంత ప్రియ భక్తుడిగా హనుమంతుడికి ఉన్న స్థానం మాదిరిగానే, నిస్వార్థంగా భగవంతుని సేవ చేసే భక్తులను భగవంతుడు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాడని చెప్పారు. అనారోగ్యంతో ఉన్న రోగి వద్దకు వైద్యుడే వెళ్లినట్లుగా, ఆలయానికి రాలేని భక్తులకు దర్శనం ఇవ్వడానికి జగన్నాథుడే రథంపై వీధుల్లోకి వస్తాడని వివరించారు. ఆయన దర్శనం వల్ల జన్మమృత్యుజరావ్యాధి అనే భవబంధాల నుంచి విముక్తి లభిస్తుందని తెలిపారు.రథంపై కొలువై ఉన్న సుభద్రా దేవి భక్తులకు సకల శుభాలను ప్రసాదిస్తారని, బలదేవుడు ఆధ్యాత్మిక బలాన్ని అనుగ్రహిస్తారని, జగన్నాథుడు జగత్తుకు నాధుడని, ఈ ముగ్గురి దర్శనం పునర్జన్మ నుంచి విముక్తిని కలిగిస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఇస్కాన్ వ్యవస్థాపకాచార్యులు శ్రీల ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద 70 ఏళ్ల వయసులో చేతిలో భగవద్గీత, జపమాలతో అమెరికాకు వెళ్లి కృష్ణ తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారని కొనియాడారు. ఒకప్పుడు ఒడిశాలోని పూరీ నగరానికే పరిమితమైన జగన్నాథ రథయాత్రను నేడు కుల, మతాలకు అతీతంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో ఘనంగా నిర్వహించే స్థాయికి తీసుకురావడంలో శ్రీల ప్రభుపాద విశేష కృషి చేశారని వక్తలు తెలిపారు.



# ప్యాపిలి మండలంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల విస్తృత పర్యటన!



**పలు గ్రామాల్లో ప్రజా సమస్యల పరిశీలన**

**( అధికారులకు తక్షణ ఆదేశాలు**

**ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీలో**

**నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి**

**నందిపత్రిక –ప్యాపిలి** డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గురువారం ప్యాపిలి మండలంలో తుఫాను వేగంతో విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన.. తాగునీటి ప్రాజెక్టుల పురోగతి, ప్రజల సమస్యలు, పాఠశాలల వసతులను స్వయంగా పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండలంలోని ఏనుగుమర్రి గ్రామంలో గోరుకల్లు రిజర్వాయర్ నుండి ఏర్పాటు చేస్తున్న వాటర్ గ్రిడ్ పైప్లైన్ పంప్ హౌస్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్వయంగా సందర్శించారు. పనుల పురోగతి, నీటి సరఫరా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన.. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాలకు త్వరితగతిన వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటి సరఫరా ప్రారంభించి, ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.బావిపల్లె క్రాస్ సమీపంలో తాగునీటి పైపులైన్ లీకేజీ కారణంగా భారీగా నీరు వృథా అవుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల, వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, లీకేజీని తక్షణమే మరమ్మతు చేసి నీటి వృథాను నివారించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం మండలంలోని హుస్సేనాపురం, సిద్ధనగట్టు, కొమ్మమర్రి, నేరేడుచెర్ల గ్రామాల్లో ఎమ్మెల్యే కోట్ల పర్యటించి, గ్రామస్తులతో నేరుగా సమావేశమయ్యారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు."ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం వహించరాదు. ప్రతి సమస్యను ప్రాధాన్యతతో తీసుకుని తక్షణమే పరిష్కరించాలన్నారు.పర్యటనలో భాగంగా సీతమ్మతండా గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో విద్యార్థులకు భోజనం ఆలస్యంగా అందుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీతాలు చెల్లిస్తున్నది విద్యార్థులకు మెరుగైన సేవలు అందించడానికేనని స్పష్టం చేశారు. చిన్నారుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఏమాత్రం సహించేది లేదని, ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని, అధికారులను హెచ్చరించారు. పాఠశాలలో భోజన నాణ్యత, వసతి సౌకర్యాలు, తాగునీరు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు, సంక్షేమం కోసం ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కోట్ల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ యాదవ్, సుదర్శన్, రామకృష్ణ, రాము, లాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నేరడుచర్ల వెంకటేష్,కృష్ణారెడ్డి, శ్రీరాములు, కాంతారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పొన్నాపురం కాలనీ సమస్యల పరిష్కారానికి ఎన్ఎండి ఫయాజ్ కీలక చొరవ!

**త్వరలోనే రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని హామీ**

**వెనువెంటనే చెత్త తొలగింపు, శానిటైజేషన్ పనులు ప్రారంభం**



**నంద్యాల సిటీ బ్యూరో జులై 16 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని 19 వార్డ్ పొన్నాపురం కాలనీ, పొన్నాపురం ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గురువారం పొన్నాపురం కాలనీలో స్వయంగా పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను స్వయంగా పరిశీలించిన ఆయన, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. కాలనీలో అధ్వాన్నంగా మారిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేందుకు త్వరలోనే శాశ్వత పనులను ప్రారంభిస్తామని ఫయాజ్ కాలనీవాసులకు తెలిపారు. పొన్నాపురం పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే మున్సిపల్ సిబ్బంది సాయంతో తొలగింపజేశారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తి చెందకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా కాలనీ వీధుల్లో తక్షణమే శానిటైజేషన్ (స్ప్రేయింగ్, బ్లీచింగ్) పనులను ప్రారంభించారు. కాలనీ ప్రజల ఆరోగ్యానికి, మౌలిక వసతుల కల్పనకు మా మొదటి ప్రాధాన్యత అన్నారు . పొన్నాపురం కాలనీ సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతాం అని ఫయాజ్ తెలిపారు. ఈ పర్యటనలో ఫయాజ్ వెంట స్థానిక 19 వార్డ్ టీడీపీ ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), ఖాజా శంకర్, మాజీ ఎంపీటీసీ జనార్ధన్, జగదీష్ గౌడ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు..!





### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రభుత్వ కార్యక్రమాల విజయానికి ఉద్యోగుల సమన్వయం ఎంతో కీలకం

**కడప, బ్యూరో చీఫ్ జూలై 16 నంది పత్రిక** : జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలులో అన్ని శాఖల ఉద్యోగుల సమన్వయం, అంకితభావం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు, ఎన్జీఓ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగుల ఆరోగ్యమే వారి సేవలకు పునాదని పేర్కొన్న కలెక్టర్, ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం బాగుంటేనే విధులను సమర్థవంతంగా నిర్వహించగలరని, కుటుంబ సభ్యుల ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలని అన్నారు. ఉద్యోగులు తమకు ఎదురయ్యే ఏ సమస్యనైనా వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వినతులను నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్.. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిపై స్పందిస్తూ, అన్ని ఉద్యోగ సంఘాలు సమన్వయంతో ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం తరఫున తగిన స్థలాన్ని కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న ప్రతి ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖల ఉద్యోగుల సమన్వయం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా విద్యాశాఖలో అమలవుతున్న కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ సుమారు లక్ష మందికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించే బృహత్తర కార్యక్రమాన్ని జిల్లాలో ఒక గొప్ప బాధ్యత తీసుకుని దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి సంబంధిత శాఖలు, అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేస్తున్నారని, ప్రతి రోజూ పనితీరులో మరింత మెరుగుదల సాధించేలా అందరూ కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి ఉద్యోగి బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఉద్యోగులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఎవరైనా ఇంకా నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకునేలా చైతన్యం కల్పించాలని సూచించారు. అవసరమైన పత్రాలను సమర్పించి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసి, జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే సహాయ నిరాకరణే : ఎంపీఈవోలు.

### పెండింగ్ జీతాలను చెల్లించాలి. కనీస వేతనం 35వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేత.



**నందికొట్కూరు జులై 16 ( నంది పత్రిక)** వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఉద్యోగుల కు పెండింగ్ జీతాలను, ఉద్యోగ భద్రత, కనీస వేతన పెంపు, శాంక్షన్ పోస్టులుగా మార్పు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పలు డిమాండ్ల సాధనకై ఎంపీఈ వో ల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం నందికొట్కూరు డివిజన్ ఎంపీఈవో లు నిరసన చేపట్టి ప్రభుత్వానికి 20 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు సహాయ నిరాకరణ నిరసన చేపడుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీఈవోలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయిలో చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలలు జీతాలు ఇవ్వకపోవడంతో తమ కుటుంబ పోషణం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఎంపీఈవోలు పడుతున్న బాధలను ఆవేదనను అర్థం చేసుకొని న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు సబ్ డివిజన్ ఎంపీఈవో లు పాల్గొన్నారు.

## శ్రీ చక్ర హాస్పిటల్ వైద్యులచే ఉచిత మెడికల్ క్యాంపు.



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు మున్సిపాలిటీ ఐదో వార్డ్ నందు నీళ్లతోట్ల వీధిలో పేద ముస్లిం మైనార్టీలకు శ్రీ చక్ర హాస్పిటల్ వైద్యులచే ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించి పేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అనుగుణంగా మాత్రల పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు టిడిపి నాయకుడు ఖాజాముద్దీన్ అలాగే 79 వ వార్డు బూత్ కన్వీనర్ ఆసిఫ్ బేగ్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వ్యర్థాల నిర్వహణలో ప్రజారోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి..!





### ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌ను పరిశీలించిన రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**కడప, బ్యూరో చీఫ్ జూలై 16 నంది పత్రిక** : కడప నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడంతో పాటు ప్రజారోగ్య భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కడప నగర పాలక సంస్థ పరిధిలోని కనుమలోపల్లి వద్ద నిర్వహణలో ఉన్న ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. అక్కడి డంప్ యార్డులో వ్యర్థాల సెగ్రిగేషన్, రీసైక్లింగ్ విధానాన్ని పరిశీలించిన అనంతరం.. కేంద్రంలో వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, శుద్ధి, నిర్వహణ విధానాలను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎంసీ పర్యావరణ ఇంజినీర్లు, ప్రజారోగ్య అధికారులు, పారిశుద్ధ్య అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యర్థాల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్వహణలో ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని, ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పట్టాభిరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కడప నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, ఎస్.ఈ. చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రమేష్, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుగా పనిచేసేవారికి “టెట్“ నిబంధన రద్దు చేయాలి: జాకీర్ హుస్సేన్.



**నందికొట్కూరు జులై 16(నంది పత్రిక )** గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పనిచేస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసే ఉపాధ్యాయులకు “టెట్ “లో క్వాలిఫై నిబంధన రద్దు చేయాలని, విద్యాశాఖలో అర్హత కలిగిన వారికి పదోన్నతి అవకాశాలు కల్పించాలని పి ఆర్ టి యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.జాకీర్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోనల్ పునర్విభజన వల్ల విద్యాశాఖలో పనిచేసే ఉపాధ్యాయులకు పదోన్నతులలో జాప్యం జరగటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎం, ఎంఈఓ లను స్థానిక సంస్థల కింద తీసుకోవాలని, ఉపాధ్యాయులుగా పని చేసే వారికి టెట్ రాయాలన్న నిబంధన మానసిక వేదనకు గురి చేయడమేనని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# “స్మార్ట్ కిచెన్“తో మధ్యాహ్న భోజన పథకానికి నూతన దిశ..!




### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి త్వరలో రోజుకు లక్ష మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం

**కడప, బ్యూరో చీఫ్ జూలై 16 నంది పత్రిక** : జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వినూత్నంగా అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రానికే స్ఫూర్తిగా నిలవడం జిల్లాకే గర్వకారణం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సభాభవనంలో.. స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, పురోగతి, వివిధ దశల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత కమిటీ సభ్యులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ తో పాటు.. జేసీ డా. నిధిమీనా, సబ్ కలెక్టర్ భావన, స్మార్ట్ కిచెన్ నోడల్ అధికారి జోయెల్ విజయకుమార్, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ అనురాధ, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తే ఎంతటి బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వహించగలరనే నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించిందని తెలిపారు. మహిళల సమర్థ నిర్వహణతో విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారం సకాలంలో అందుతోందని పేర్కొన్నారు. స్మార్ట్ కిచెన్‌లో తయారవుతున్న భోజనంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వస్తున్న సానుకూల స్పందన ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. అందుతున్న సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం దశలవారీగా స్మార్ట్ కిచెన్ల విస్తరణ వేగంగా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఏర్పాటైన కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేస్తుండగా, రెండో దశలోని కేంద్రాలు విస్తరణ దశలో, మూడో దశలోని కేంద్రాల్లో ట్రయల్ రన్‌కు సన్నాహాలు జరుగుతున్నాయని, నాలుగో దశలో మౌలిక సదుపాయాల ఏర్పాటు వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు, విద్యుత్, తాగునీరు, గ్యాస్ బ్యాంకులు, సౌర విద్యుత్ వ్యవస్థలు, ఇంటర్నెట్ సదుపాయం, ఆహార భద్రత ధ్రువపత్రాలు, సిబ్బంది నియామకం, వాహనాల ఏర్పాటు, శిక్షణ తదితర అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి కూడా భోజన ప్లేట్ యూనిక్ గా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ అంశాలన్నింట్లో కూడా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. త్వరలో జిల్లాలో ప్రతిరోజూ సుమారు లక్ష మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. దేశంలోనే ఏ సంస్థ అమలు చేయని స్థాయిలో అత్యాధునిక సాంకేతికత, పటిష్టమైన నిర్వహణ వ్యవస్థ, నాణ్యత ప్రమాణాలతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రతి అధికారి, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి స్మార్ట్ కిచెన్ వ్యవస్థను జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఎస్‌పురం మండల మహిళా సంఘాల ప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంఈవోలు, కిచెన్ మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.–.



## సీనియర్ జర్నలిస్ట్ పి వెంకట్‌కు రక్షణ కల్పించాలి

### హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్పకు, జూనియర్ అసిస్టెంట్ మధు కు వినతి పత్రం అందజేత యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా సి.బెళగల్ ప్రజాశక్తి విలేకరి పి వెంకట్‌పై జరుగుతున్న వరుస దాడులు, బెదిరింపుల నేపథ్యంలో ఆయనకు, ఆయన కుటుంబానికి తక్షణమే పోలీసు రక్షణ కల్పించి, బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం యు జే ఎఫ్ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు లక్ష్మన్న ఆధ్వర్యంలో సి.బెళగల్ మండల జర్నలిస్టులు తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మధుకు, పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీలం సత్యనారాయణ వారణాసి ప్రసాద్ మాట్లాడుతూవినతి పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, గత నాలుగు నెలలుగా డానియల్ అనే వ్యక్తి విలేకరి పి వెంకట్‌ను లక్ష్యంగా చేసుకుని నిరంతరం వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఇటీవల వెంకట్‌పై, ఆయన భార్యపై కూడా దాడికి పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగించిందని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు.ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యుడిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విలేకరి పి. వెంకట్‌కు పూర్తి స్థాయి పోలీసు భద్రత కల్పించాలని అధికారులను కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం సత్యనారాయణ, కోడుమూరు నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు లక్ష్మన్న, జిల్లా నాయకులు వారణాసి ప్రసాద్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, కోడుమూరు జర్నలిస్టులు తిరుమల్, షఫీ, మహబూబ్, సి బెలగల్ జర్నలిస్టులు బడేశావ్, పి. వెంకట్, యువరాజు, మాణిక్యం తదితరులు పాల్గొని జర్నలిస్ట్ పి వెంకట్‌కు సంఘీభావం తెలిపారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలి..!

## ఏఈఆర్ఓలకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి దిశానిర్దేశం



**కడప, బ్యూరో చీఫ్ జూలై 16 నంది పత్రిక** : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్ఐఆర్ నిర్వహణపై అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓలు)కు శిక్షణా కార్యక్రమానికి జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. డిఆర్వో మల్లికార్జునుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఈఆర్వోలు హెచ్.ఎస్. భావన, మురళి, శిరీష, చంద్రమోహన్, చిన్నయ్య, వెంకటపతి, జాన్ ఇర్విన్, నీలమయ్య, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైందని, ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకుని.. ఇంటింటికీ వెళ్లి గణన పత్రాల పంపిణీ, స్వీకరణ, పరిశీలన, డిజిటలీకరణ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అనర్హుల పేర్లు చేరకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం అందే అభ్యంతరాలు, దరఖాస్తులను నిబంధనల మేరకు నిష్పాక్షికంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఆధార్‌ను కేవలం గుర్తింపు పత్రంగానే పరిగణించాలని, జనన తేదీ లేదా నివాస ధ్రువీకరణ పత్రంగా ఉపయోగించరాదని ఎన్నికల సంఘం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని అధికారులకు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పత్రాల పరిశీలన, మ్యాపింగ్, నోటీసుల జారీ, విచారణలు, తుది ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రజలు కూడా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, బూత్ స్థాయి అధికారులకు అవసరమైన వివరాలు, పత్రాలు అందించి నిర్ణీత గడువులోగా తమ వివరాలను ధ్రువీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కుల మతాలకతీతంగా ఉచిత కంటి ఆపరేషన్లు.

**నంది పత్రిక ఆత్మకూరు..** ఉచిత కంటి ఆపరేషన్లు ఆత్మకూరు మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుటకు మరియు పరిసర ప్రాంతాల వారికి తెలియజేయునదిఏమనగా శాంతిరాం స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కర్నూలు నందు కంటి ఉచిత ఆపరేషన్లు చేయించుటకు ఏర్పాటు చేయడమైనది ఉచితముగా అంటే ఆధార్ కార్డ్ ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి కుల మతాలకు అతీతంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఈ ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుటకు కమిటీ సభ్యులు రాష్ట్ర సమితి వైస్ ప్రెసిడెంట్ బైరా పురం నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్ణయించడం అయినది నిర్ణయించడం అయినది కావున ఆపరేషన్ చేయించుకోదలచిన వారు ఆత్మకూర్ పట్టణంలోని డైమండ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ యొక్క ఆఫీసు నందు తమ పేర్లు నమోదు చేయించుకోవలసినదిగా కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మనవి చేయుచున్నారు ఈ అవకాశాన్ని కంటి ఆపరేషన్ అవసరము ఉన్న ప్రతి పేద మధ్యతరగతికి చెందినవారు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసినదిగా మనవి చేయుచున్నారు.

# నిరుపేదల పై దౌర్జన్యం సహించం పేదవాడి పట్టా స్థలంలోని బండలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి:: సిపిఐ




**కర్నూల్ సిటీ నంది పత్రిక** గూడూరు పట్టణానికి చెందిన కొలిమి లక్ష్మీదేవికి ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో పాతిన బండలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరుపేదలపై దౌర్జన్యాలను సహించమని వారికి అండగా సిపిఐ పార్టీ పోరాడుతోందని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు అన్నారు. గూడూరు పట్టణం లోని సర్వే నెంబర్ 859 లో పట్టా నెంబర్ 49 చెక్ బంధులతో సహా గల డి పట్టాను 2021 లో కొలిమి లక్ష్మిదేవికి మంజూరు చేసింది. అప్పటి నుండి బండలు పాతుకొని అనుభవం లోఉన్న స్థలంలో బుధవారం రాత్రి పాతిన బండలను పగులగొట్టారని తెలిసిన సిపిఐ నాయకులు గురువారం ఉదయం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, నియోజకవర్గం కార్యదర్శి శేషుకుమార్ గూడూరు సిపిఐ మండల కార్యదర్శి బీడీల శ్రీనివాసులు, కోడుమూరు సిపిఐ మండల కార్యదర్శి రాజు లు మాట్లాడుతూ నిరుపేదల బండలను ధ్వంసం చేసిన దౌర్జన్య కారులైన పూల నరేంద్ర, వడ్డె నాగమ్మలపై చర్యలు తీసుకకుని పేదలకు న్యాయం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. గత 15 రోజులముందు పూల నరేంద్ర, వడ్డె నాగమ్మలు స్థలంలో పాతిన బండలను తొలిగించుకోవాలని లేకపోతే మేమే బండలను ద్వంసం చేస్తామని కొలిమి లక్ష్మిదేవిని బెదిరించడం జరిగిందన్నారు. అప్పుడే కొలిమి లక్ష్మీదేవి పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారిపై ఫిర్యాదు చేస్తే ఎస్.ఐ రాజకుల్లాయప్ప వారిని పిలిపించి చెప్పినప్పటికీ బుధవారం రాత్రి బండలను ధ్వంసం చేశారంటే వారి వెనుకగల నాయకులేవరో ఇట్టే అర్థమవుతోందన్నారు. ఎస్.ఐ మాటలను లెక్కచేయక ఇలాంటి దౌర్జన్యం జరిగిందంటే ఇక్కడ సామాన్యులకు న్యాయం జరుగడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాల్లో ఎవరైతే అనుభవంలో వున్నారో వారికే పట్టాలను మంజూరు చెయ్యాలని కూటమి ప్రభుత్వం చెబుతున్న ఇక్కడి అధికారులు అధికార పార్టీ నాయకులకే వత్తాసు పలుకుతున్నారని వారు విమర్శించారు. కొలిమి లక్ష్మీదేవికి జరిగినటువంటి అన్యాన్ని ఎండగడుతూ సిపిఐ పార్టీ పోరాటం చేస్తామని అన్నారు. కొలిమి లక్ష్మీదేవికి న్యాయం జరిగే వరకూ సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. బండలను ధ్వంసం చేసిన దౌర్జన్య కారులు పూల నరేంద్ర మరియు వడ్డే నాగమ్మలపై చర్యలు తీసుకోవాలని వారు స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండలంలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా దౌర్జన్యకారులపై కేసు నమోదు చేసి బాధితురాలైన కొలిమి లక్ష్మీదేవికి న్యాయం చేయాలని వారు ఎస్పైని కోరారు . ఏఐటిసి డివిజన్ కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు ఆటో యూనియన్ నాయకులు బాలు లు ఉన్నారు.



# శ్రీశైలం దేవస్థానంలో గోసంరక్షణశాల పరిశీలన





**శ్రీశైలం జులై 16(నంది పత్రిక)** ( 16.07.2026) సాయంకాలం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు దేవస్థాన గో సంరక్షణశాల, కొబ్బరికాయల విక్రయకేంద్రం, యాంఫీథియేటర్ మరియు భక్తులు సామాన్లు భద్రపరుచుకునే గదులను పరిశీలించారు.ముందుగా గోసంరక్షణశాలకు కొనుగోలు చేయబడుతున్న గ్రాసం, రోజువారి గ్రాసం వినియోగం, గో సంరక్షణశాలకు సంబంధించిన ఔషధాల స్టాకు, విభూతి తయారీ మొదలైనవాటిని సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలలో శుచీశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనివలన గోశాలలో పవిత్ర వాతావరణం నెలకొని ఉంటుందన్నారు. గోశాలలోని ఆయా షెడ్లలో నిర్దిష్ట సంఖ్యలోనే గోవులను ఉంచాలన్నారు. దీనివలన గో సంరక్షణను నిర్దిష్ట విధానంలో నిర్వహించే వీలుంటుందన్నారు. ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు రాకుండా వాటికి కాలానుగుణంగా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా టీకామందులను వేయించాలన్నారు. గో సంరక్షణశాలకు అవసరమైన ఔషధాలన్నింటినీ ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా గోశాలలోని ప్రతీగోవుపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఎప్పటికప్పుడు గోవులకు తగినంత మేత, తాగునీరు అందించేవిధంగా సంబంధిత సిబ్బంది పర్యవేక్షిస్తుండాలన్నారు. గోవులన్నింటికి కూడా శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా పౌష్టికాహారం అందిస్తుండాలన్నారు. తరువాత గో సంరక్షణశాల ప్రాంగణములోని విభూతి తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆలయాన్ని సందర్శించే భక్తుల రద్దీకనుగుణంగా ఎప్పటికప్పుడు తగినంత దివ్య పరిమళ విభూతి స్టాకును సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తరువాత యాంఫీథియేటరును ( కళా ప్రదర్శనశాలను) పరిశీలించారు. యాంఫీథియేటర్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా పరిసరాలలో పచ్చదనాన్ని మరింతగా పెంపొందించాలన్నారు. అనంతరం దేవస్థానం నిర్వహిస్తున్న కొబ్బరికాయల విక్రయకేంద్రాన్ని పరిశీలించారు. కొబ్బరికాయల స్టాకు రిజిష్టరు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులరద్దీకనుగుణంగా తగినంత స్టాకును ముందస్తుగానే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కొబ్బరికాయల నాణ్యతను కూడా తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు తప్పని సరిగా కొబ్బరి కాయల సైజును తప్పకుండా పరిశీలిస్తుండాలన్నారు. చివరగా సామాన్లు భద్రపరుచుకునే కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులతో మర్యాదగా మెలగాలని సూచించారు.





# ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిర్మాణాలను నిలిపివేయాలని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు డిమాండ్



**పోరుమామిళ్ల, జూలై 16: (నంది పత్రిక)**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రెవెన్యూ ప్రాంగణంలో మైదుకూరు రోడ్డు వైపున ఉన్న ప్రభుత్వ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి జరుగుతున్న ఏర్పాట్లు వివాదాస్పదంగా మారాయి. ప్రభుత్వ రికార్డుల్లో ప్రజల రాకపోకల కోసం ప్రధాన ముఖద్వారంగా ఉన్న ప్రాంతాన్ని లీజు పేరుతో ఆక్రమించి నిర్మాణం చేపట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజల అవసరాలకు ఉపయోగపడుతున్న ప్రధాన ప్రవేశ మార్గాన్ని మూసివేసే విధంగా నిర్మాణం చేపట్టడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ ప్రాంగణంలో తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, వివిధ పనుల నిమిత్తం అక్కడికి వస్తుంటారని తెలిపారు. ప్రధాన ముఖద్వారం మూసివేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలోని ఐదు నుంచి ఆరు పోలింగ్ బూతులకు సంబంధించిన దాదాపు 5 వేల మంది ఓటర్లు ఈ ప్రాంగణాన్ని ప్రధాన రాకపోక మార్గంగా వినియోగిస్తారని, భవిష్యత్తులో ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాలు, అత్యవసర సేవల నిర్వహణలో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు, 108 అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర సేవలు కార్యాలయాల వద్దకు చేరుకోవడంలో ఆలస్యం జరిగే ప్రమాదం ఉందని, ఇది ప్రజల ప్రాణ భద్రతకే ముప్పుగా మారే అవకాశముందని హెచ్చరించారు.ప్రభుత్వ స్థలాన్ని జడ్పీ నిధులతో అభివృద్ధి చేసి, అనంతరం లీజు పేరుతో వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఒకరి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములు, ప్రజల హక్కులు తాకట్టు పెట్టడం సరికాదని పలువురు హితవు పలికారు.ఈ నిర్మాణం కొనసాగితే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని, అవసరమైతే జిల్లా ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసి న్యాయపోరాటం కూడా చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా రెవెన్యూ ప్రాంగణంలోని ప్రధాన ముఖద్వారాన్ని యథాతథంగా కొనసాగించాలని, వివాదాస్పద నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు ప్రభుత్వాన్ని కోరారు.

# ఉజ్వల గ్యాస్ యోజన పతకం కిట్ల పంపిణీ

## :- బీజేపీ నాయకులు వేల్పులగోపాల్

**కర్నూలు సిటీ కర్నూలు** కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు రూరల్ మండలం బాలాజీనగర్ బిజెపి కార్యాలయం నందు 53,54, వ వార్డులలో ఉజ్వల గ్యాస్ యోజన పతకం ద్వార లబ్ధి దారులకు కిట్ల పంపిణీ మండల అధ్యక్షులు బెస్త ఈరన్న ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమమునకు వేల్పుల గోపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పతకం ముఖ్య ఉద్దేశంపేదకుటుంబాలలోని మహిళలకు డిపాజిట్ లేకుండా ఉచిత యల్ పి జి గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం 2016 మేలో ప్రారంభమైంది అర్హతలు 18 ఏళ్లు నిండిన మహిళ అయి ఉండాలి బీపీల్ కుటుంబం అయి ఉండాలి యల్ పి జి కనెక్షన్ ఉండకూడదు కె వై సి బ్యాంక్ అకౌంట్ ఉండాలి ఉచితంగా వచ్చేవి ఏమి వస్తుంది వివరాలు సిలిండర్ డిపాజిట్, ప్రెజర్ రెగ్యులేటర్, సురక్ష హోస్, డి జి సి సి కార్డు, ఇన్స్టాలేషన్ మొదటి స్టవ్ - హాట్ ప్లేట్ ఉచితం మొదటి రీఫిల్ మొదటి గ్యాస్ రీఫిల్ కూడ ఉచితం కనుక అర్హులైన వారందరు ఈ పతకాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజ శేఖర్ రాజు పవన్ సాయి తిరుమలేష్ రఘునాథ్ సింగ్ ఆనంద్ ఆదినారాయణ తదితర లబ్ధిదారులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## మహిళలు వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

### - ఎస్సై జయ శేఖర్

**కొత్తపల్లి– నంది పత్రిక :** ఓ మహిళను అసభ్య పదజాలంతో వేధిస్తున్న వ్యక్తిపై గురువారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై జయ శేఖర్ తెలిపారు వివరలవెళ్తే మండలంలో గువ్వలగుంట్ల గ్రామానికి చెందిన నరాల రేణుక అనే మహిళను అతని మరిది అయినా వెన్నుపూస మధుసూదన్ రెడ్డి వాట్సప్ వేదిక ద్వారా అసభ్య పదజాలం ఉపయోగించి దూషించడమే కాకుండా, వాట్సాప్ గ్రూపులలో ఆమెపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ దూషించాడు. నిందితుడు ఫిర్యాదుదారు సోదరి భర్త కావడం, వారి మధ్య తలెత్తిన మనస్పర్థల కారణంగా ఈ సంఘటన చోటుచేసుకుంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఎస్సై జయ శేఖర్ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది

## మౌలాలి స్వామి సరిగెత్తు ప్రారంభం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 16:** బండి ఆత్మకూరులో మౌలాలి స్వామి సరిగేత్తు ఉత్సవాలు గురువారం రాత్రి ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ స్వగృహము నుండి మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి పూల దట్టీలను సమర్పించారు. అనంతరం మౌలాలి స్వామి సంబంధించిన పీర్ల పెట్టెను గ్రామంలో ఊరేగించి, మటంపేటలోని హుస్సేన్ సావళి దర్గా వద్దకు తీసుకొని వచ్చి పాతేహ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నుండి 23వ తేదీ వరకు మౌలాలి స్వామి ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఎలాంటి జంతువుల వధ నిర్వహించరాదని నిషేధం విధించారు. ఈ విషయంలో అందరూ సహకరించాలని ఉత్సవం కమిటీ విజ్ఞప్తి చేసింది.



## శక్తి స్వరూపులు జగన్నాథుడు

### విశాఖలో అంగరంగ వైభవంగా రథోత్సవం - ఎటు చూసినా భక్తజన కోలాహలం - రథంపై కొలువైన స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల



**విశాఖపట్నం. బ్యూరో చీఫ్ జూలై 16 నంది పత్రిక** కోరిన కోర్కెలు తీర్చే జగన్నాథ స్వామి అత్యంత శక్తి స్వరూపులని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు...జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ...ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి.. డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబులి పేర్కొన్నారు. గురువారం ఇక్కడ విశాఖ పాత నగరంలో రథంపై కొలువైన శ్రీ జగన్నాథ.. బలబద్ర సుభద్రలను గంట్ల శ్రీనుబాబు దర్శించుకున్నారు.. అలాగే జగన్నాథ ఆలయంలో కొలువున్న జగన్నాథ స్వామిని.. ఇతర దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రథంపై కొలువున్న జగన్నాథుని దర్శించుకుంటే సర్వపాపాలు హరించుకు పోవడంతో పాటు పునర్జన్మ ఉండదన్నది పురాణ ఇతిహాస కథనాలు చెబుతున్నాయన్నారు.. అలాగే భక్తులు కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయనీ కూడా భక్తకోటి ప్రగాఢ విశ్వాసం గా భావిస్తారన్నారు.... జగన్నాథుని దర్శించు కున్న భక్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం చల్లగా ఉంటారన్నది కూడా భక్తకోటి ప్రగాఢ విశ్వాసమ న్నారు..విశాఖలో పది రోజులు పాటు జగన్నాథుడు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చి కనువిందు చేస్తారని ఇక్కడ టర్నర్ చౌల్ట్రీ లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు.... కావున భక్తులంతా జగన్నాథుడు ..బలభద్ర .. సుభద్రలను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని గంట్ల శ్రీనుబాబు ఆకాంక్షించారు..



# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమిష్టి కార్యాచరణ అవసరం

### విద్యారంగ సంస్కరణలపై సమిష్టి చర్చ
### విద్యార్థుల స్వరం ప్రభుత్వానికి చేరేలా తీర్మానం
### విద్యారంగ సమస్యలపై కర్నూలులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
### విద్యార్థి, యువజన సంఘాల సూచనలతో ప్రభుత్వానికి సమగ్ర వినతిపత్రం పంపాలని నిర్ణయం



**కర్నూలు సిటీ నందిపత్రిక** రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థుల సవాళ్లు మరియు ఉన్నత విద్యాభివృద్ధిపై సమగ్ర చర్చ జరిపేందుకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ ముఖ్యఅతిథిగా, డిసిసి ప్రధాన కార్యదర్శి ఇండ్లూరి లాజరస్ అధ్యక్షతన విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుల ఖాళీలు, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, హాస్టల్ సమస్యలు, నిరుద్యోగం, నైపుణ్యాభివృద్ధి, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్, గ్రామీణ విద్యార్థుల సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల్లో వృత్తి విద్యా కోర్సుల విస్తరణ, జొన్నగిరి ప్రాంతంలో మైనింగ్ పాలిటెక్నిక్ ఏర్పాటు, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం, డిజిటల్ లైబ్రరీలు, కెరీర్ గైడెన్స్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది.సమావేశంలో వచ్చిన సూచనలు, తీర్మానాలను సమగ్ర నివేదికగా రూపొందించి జిల్లా కలెక్టర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి మరియు గవర్నర్‌కు వినతిపత్రంగా సమర్పించాలని నిర్ణయించారు.ఈ సమావేశానికి విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, విద్యావేత్తలు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉండవల్లి వెంకటన్న, ఏఐవైఎఫ్ జిల్లా సెక్రెటరీ కే శ్రీనివాసులు, ఎన్ పి ఎస్ ఎఫ్ అధ్యక్షులు ఎం రాజన్న, విశ్వవిద్యార్థి సేన అధ్యక్షులు పగడాల ఆనంద్ బాబు, టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ చంద్రప్ప, ఆర్వీఎస్ అధ్యక్షులు సీమకృష్ణ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు వి భరత్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ షబ్బీర్ భాష, సహాయ కార్యదర్శి ఎస్ శరత్ కుమార్, యువజన కాంగ్రెస్ సిటీ అధ్యక్షులు అతిఫ్ అలీ ఖాన్, జే వి ఎం ఎల్ జిల్లా కన్వీనర్ షోయబ్ ఖాద్రి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం సుమలత, డిసిసి ఉపాధ్యక్షులు జాన్ సదానందం, షేక్ రియాజుద్దీన్, ప్యాట్రిక్ డేవిడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, డిసిసి కార్యదర్శులు రాజశేఖర్ ఆచారి, చిన్నస్వామి, రామేశ్వరీ, ఐ ఎన్ టి యు సి సి టి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ గోనెగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా కాసిం వలి, హనుమన్న మొదలుగు కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫేజ్-2 ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలి



### పోస్టుల పునర్వ్యవస్థీకరణ, ఈ-కేవైసీ, పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీపై ప్రత్యేక దృష్టి
### ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్

**నంద్యాల బ్యూరో, జూలై 16(నంది పత్రిక):–** రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా గతంలో జిల్లా స్థాయిలో ఉన్న పలు పోస్టులను జోనల్ పరిపాలనా పరిధిలోకి తీసుకువచ్చినట్లు సాధారణ పరిపాలన శాఖ (సర్వీసెస్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం అమరావతి నుండి పరిపాలనా పునర్వ్యవస్థీకరణ, పోస్టుల విభజన, ఫేజ్–2 ఉద్యోగాల భర్తీ, రెవెన్యూ సంబంధిత అంశాల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ మాట్లాడుతూ, పరిపాలనా సంస్కరణల్లో భాగంగా గతంలో జిల్లా స్థాయిలో ఉన్న పలు పోస్టులను జోనల్ పరిపాలనా పరిధిలోకి తీసుకువచ్చామని తెలిపారు. కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ–జోన్ల ఏర్పాటుకు అనుగుణంగా పోస్టుల పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నామని, ఇందుకు సంబంధించిన అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను ఆర్థిక శాఖ, సాధారణ పరిపాలన శాఖల ద్వారా దశలవారీగా జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఫేజ్–2 ఉద్యోగ నియామకాల కింద రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,468 ఖాళీలను గుర్తించినట్లు పేర్కొంటూ, ఆయా పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ ప్రక్రియను 2026 ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన శాఖలు, కేడర్లలో పోస్టుల విభజన ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఫేజ్–2 ఖాళీల భర్తీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. పోస్టుల పునర్వ్యవస్థీకరణకు



సంబంధించి అవసరమైన అన్ని వివరాలను కాడస్ట్రల్ విభాగానికి పంపించినట్లు, సంబంధిత పత్రాల ధృవీకరణ (డాక్యుమెంట్ వెరిఫికేషన్) ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ తుది దశకు చేరుకుందని, మరో రెండు రోజుల్లో సుమారు 25 పాస్‌బుక్స్ అందనున్నాయని,

అనంతరం మిగిలిన పాస్‌బుక్స్ పంపిణీని కూడా పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే ఆగస్టు నెల కార్యాచరణలో భాగంగా 28 గ్రామాలను ఎంపిక చేశామని, సంబంధిత డేటా శాతాన్ని పరిశీలించి అవసరమైన సవరణలు చేసి అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించామన్నారు. డ్రాఫ్ట్ ఈ–కేవైసీతో పాటు ఇతర రిమార్క్స్ ఎంట్రీల ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# మెగా పీటీఎం ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

### జూలై 24న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 4వ మెగా పీటీఎం నిర్వహణ
### తల్లికి వందనం సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూలై 16(నంది పత్రిక):–** ఈ నెల 24న నిర్వహించనున్న నాలుగో మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ (పీటీఎం)ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మెగా పీటీఎంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాత్రమే మెగా పీటీఎంను నిర్వహించాలని, కార్యక్రమంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల ద్వారా స్థానికంగా లభించే పర్యావరణహిత సామగ్రితో ఆహ్వాన పత్రికలు తయారు చేసి తల్లిదండ్రులకు అందించాలని సూచించారు. గతంలో ఎక్కువగా తల్లులే హాజరైన నేపథ్యంలో ఈసారి తండ్రులు కూడా తప్పనిసరిగా పాల్గొనేలా ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఇద్దరూ కలిసి హాజరయ్యేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మెగా పీటీఎంపై అన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

**తల్లికి వందనం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

'తల్లికి వందనం' పథకానికి సంబంధించిన ఆధార్ అనుసంధానం, ఎన్‌పీసీఐ ఇన్‌యాక్టివేషన్, బ్యాంకు ఖాతా – ఫోన్ నంబర్ లింకేజీ, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 76 ప్రత్యేక ఆధార్ కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఎంఈఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో సుమారు 2,900 పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమయ్యే నేపథ్యంలో అర్హులందరికీ ఒకేసారి ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లీప్ యాప్ వినియోగం తప్పనిసరి** ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల పర్యవేక్షణ తదితర వివరాలు లీప్ యాప్ ఆధారంగానే సమీక్షించబడుతున్నందున యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మెగా పీటీఎం నాటికి ప్రతి తల్లిదండ్రి మొబైల్‌లో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు, మధ్యాహ్న భోజన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**హెల్త్ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులు సిద్ధం చేయాలి** విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో పాటు హెల్త్ కార్డులను కూడా అందించాలని, ఇంకా పూర్తి కాని ఆరోగ్య పరీక్షలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమన్వయం చేసి పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈసారి మెగా పీటీఎంలో రంగవల్లుల పోటీలు, క్రీడా పోటీలు, పునాది అక్షరాస్యత–సంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్)పై అవగాహన, ఐఎఫ్‌పీ ప్యానెళ్ల పనితీరు పరిశీలన, విద్యార్థుల కిట్ల పంపిణీ, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

**పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రతపై దృష్టి** పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిని ఫొటోలతో సహా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపించాలని, కొనసాగుతున్న మోడల్ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం విడుదల చేసే ఏకరీతి మెనూనే అమలు చేయాలని, రాయలసీమ ప్రాంతీయ రుచులకు అనుగుణంగా రూపొందించిన మెనూను పాటించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వంటశాలలు, వరండాలను డీప్ క్లీనింగ్ చేసి ఈగలు, అపరిశుభ్రత లేకుండా చూడాలని ఆదేశించారు.

**గ్రీన్ పాస్‌పోర్ట్, డోనర్ యాప్‌పై ప్రత్యేక దృష్టి** పాఠశాలల్లో నాటిన మొక్కలకు సంబంధించిన గ్రీన్ పాస్‌పోర్ట్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల సహకారం పెంచేందుకు డోనర్ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విరాళాల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. జూలై 24న ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మెగా పీటీఎంలో తల్లిదండ్రులకు స్వాగతం, లీప్, డోనర్ యాప్‌ల కోసం హెల్ప్‌డెస్క్‌లు, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల వ్యక్తిగత సమావేశాలు, విద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, ఎఫ్ఎల్ఎన్ అంశాలపై చర్చలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యా సామగ్రి ప్రదర్శన, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, లీప్ యాప్ ప్రదర్శన, డోనర్ యాప్ నమోదు, ముఖ్య అతిథుల సందేశాలు, ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద భోజన వడ్డనతో కార్యక్రమాన్ని ముగించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల అభ్యాస నాణ్యతతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



## రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



**ఆకివీడు బ్యూరో చీఫ్ జులై 16 నంది పత్రిక** రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ గురువారం ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామంలో 4430 ఎకరాల భూమికి సంబంధించి రీ సర్వే ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు 70 శాతం రీ సర్వే పూర్తయిందని, ప్రతి రైతుకు సంబంధించిన పట్టాదారుని పేరు, తండ్రి పేరు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ తదితర వ్యక్తిగత వివరాలు గ్రౌండ్ ట్రూత్ఇంగ్ సమయంలోనే సేకరించడం జరుగుతోందని, ఓఆర్ఐ, రోవర్ ద్వారా రీ సర్వే ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో తాసిల్దార్, జాయింట్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో రైతుల భూములకు సంబంధించిన హద్దులు ఖచ్చితంగా నిర్ధారించేలా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ వంశి, మండల సర్వేయర్ తదితరులు ఉన్నారు.

## సర్ ప్రక్రియను మరింత పారదర్శకంగా వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, బ్యూరో చీఫ్ 16 జూలై నంది పత్రిక** సమగ్రమైన, లోపరహితమైన ఓటర్ల జాబితాను రూపొందించే లక్ష్యంతో, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ముమ్మర సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్) జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సర్ ప్రక్రియ నిర్వహణపై కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం జిల్లాలోని ఆర్డీవోలు, ఇఆర్వోలు, ఏఇ ఆర్వోలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న గైర్హాజరు, వేరే ప్రాంతానికి మారిన వారు, మరణించిన వారు, ఓటర్ల నమోదు జాబితాలను క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు క్షుణ్ణంగా పునఃపరిశీలన చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో కనిపించే వ్యత్యాసాలు, తప్పులను గుర్తించి, వాటిని నిబంధనల ప్రకారం తక్షణమే సరి చేయాలన్నారు. జెన్యూన్ ఎనోమిలి కేసులను పరిష్కరించాలన్నారు. బుక్ ఏ కాల్ విత్ బి ఎల్ ఓ కేసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి లోపాలు లేని ఓటర్ల జాబితా తయారీకి కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపల్ శాఖ పని తీరుపై ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమీక్ష

### చింతలపూడి పట్టణంలో అంతర్గత రహదారుల అభివృద్ధి పనులు

### 48కోట్లతో త్రాగు నీటి సరఫరా పథకానికి త్వరలో ఎమ్మెల్యేచే భూమి పూజ



**విజయవాడ బ్యూరో చీఫ్ జులై 16 నంది పత్రిక** చింతలపూడి మున్సిపాలిటీ లోని వివిధ విభాగాల పనితీరుపై చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గురువారం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్యం, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళికా విభాగం, జనన,మరణాలు తదితర విభాగాల ప్రభుత్వం ప నితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు. పట్టణంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీటిని అందించేందుకు 48 కోట్ల వ్యయంతో అమృత్ పథకం కింద త్రాగు నీటి పథకం మంజూరు చేయడం జరిగిందన్నారు చింతలపూడి లో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, నిధులతో పట్టణంలో రహదారులు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం, బ్యూటీఫికేషన్ లో భాగంగా పార్కులు అభివృద్ధి చేయడం జరుగుతుందని రోషన్ కుమార్ పేర్కొన్నారు.



# అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటును నమోదు చేసుకోవాలి.



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 16 నంది పత్రిక** జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జులై 24వ తేదీ వరకు పొడిగించినందున నో లింక్ లో ఉన్న ఓటర్ల ను గుర్తించి డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లాలో "సర్" ప్రక్రియ ప్రగతిపై గురువారం కలెక్టరేట్ లోని వశిష్ట సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సర్ ప్రక్రియ నిర్వహణకు సమయం ఉన్నందున ఇప్పటివరకు నో లింకేజీ లో ఉన్న 91,094 మంది ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ కు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులకు తెలియజేశారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జులై 24వ తేదీ వరకు పొడిగింపు చేస్తున్నట్లు భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. జిల్లాలో సర్ ప్రక్రియ నూరు శాతం పూర్తయినప్పటికీ నో లింకేజీ ఆప్షన్ లో ఉన్న ఓటర్ల సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఓటర్ల సవరణ తేదీ పొడిగింపు ఓటర్లకు మంచి అవకాశం అని, జిల్లాలో తమ ఓటును నమోదు చేయించుకోని వారు ఎవరైనా మిగిలి ఉంటే తక్షణమే ఎన్రోల్మెంట్ చేయించుకోవచ్చని అన్నారు. ఎన్రోల్మెంట్ ప్రక్రియ పూర్తి పారదర్శకత, కచ్చితత్వంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. కొత్త సర్ షెడ్యూల్ నిబంధనల మేరకు బిఎల్ఓ ల ద్వారా ఇంటింటి సర్వే జులై 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించబడును. పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, పునర్వ్యవస్థీకరణ జూలై 24వ తేదీ లోపు, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జూలై 31వ తేదీన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అభ్యంతరాలు, క్లైములు దాఖలు చేసుకోవడానికి జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు సమయం ఉందని అన్నారు. నోటీసుల దశ, క్రైమ్ లు, అభ్యంతరాల పరిష్కారం కు జులై 31వ తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు సమయం ఉందని అన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబర్ 3వ తేదీన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో లో డిఆర్ఓ పి. ప్రభాకర్, ఎలక్షన్ సెల్ సూపరిటెండెంట్ ఎం. చంద్రశేఖర్, టిడిపి, బిజెపి, సిపిఎం, వైఎస్ఆఆర్ సి పి, జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రూ. 5.20 కోట్ల గ్యాప్ ఫిల్లింగ్ నిధులతో జిల్లాలో షెడ్యూల్ కులాల జనాభా ఉన్న 26 గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కి ఎంపిక.



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీప్ జూలై 16 నంది పత్రిక** ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం కింద గ్యాప్ ఫిల్లింగ్ నిధులతో షెడ్యూల్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలలో మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం అమలపై ఆర్.డబ్ల్యు ఎస్, పంచాయతీరాజ్, డి ఆర్ డి ఏ, డ్వామా, ఎంపీడీవోలు శాఖల అధికారులతో గురువారం వశిష్ట సమావేశం లో జిల్లాస్థాయి పీఎం ఎజీవై కన్వర్జేన్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం కింద 40 శాతం కంటే ఎక్కువ షెడ్యూల్ కులాల జనాభా కలిగి, కనీసం 500 జనాభా కలిగిన గ్రామాలను ఎంపిక చేయటం జరుగుతుందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 10 మండలాల్లోని 26 గ్రామాలను మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంపిక చేయటం జరిగిందని అన్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారత ప్రభుత్వం 144 పనులకు గాను రూ. 5.20 కోట్లు గ్యాప్ ఫీలింగ్ నిధులను మంజూరు చేయటం జరిగిందని అన్నారు. వీటిలో రూరల్ వాటర్ సప్లై కు కేటాయించిన 141 పనులకు గాను రూ. 5,11,75,000 లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ కు కేటాయించిన 3 పనులకు గాను రూ. 8,25,000 లు నిధులను మంజూరు చేయటం జరిగిందని అన్నారు. ఆర్డబ్ల్యుఎస్ శాఖ కు కేటాయించిన 141 పనులకు గాను ఇప్పటివరకు 81 పనులు పూర్తి చేయగా, 35 పనులు ప్రగతిలో ఉన్నాయని, 25 పనులు చేపట్టవలసి ఉందని అన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు కేటాయించిన 3 పనులను ప్రారంభించవలసి ఉందని అన్నారు. జిల్లాలో ఈ పథకం కింద చేపట్టవలసిన పనులను పూర్తి పారదర్శకతతో, నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు కేటాయించిన పనులను త్వరితగతిన ప్రారంభించి పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి తెలియజేశారు. కేటాయించిన పనులలో ఎక్కడ అవకతవకలకు తావుండకూడదని, ఏమైనా పొరపాట్లను గమనిస్తే అట్టివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక ఆర్థిక పురోగతికి ఇటువంటి కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మంచి ప్రగతిని సాధించాలని అన్నారు. మారుమూల గ్రామాలు సైతం షెడ్యూల్ కులాలు అధిక జనాభా కలిగిన ప్రాంతాలను కూడా మరింత అభివృద్ధి చేయాలని ధ్యేయంతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి అన్ని శాఖలు అధికారులు పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేసే జిల్లాను ప్రగతిలో ఉంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎన్. వి అరుణ కుమారి, డి ఆర్ డి ఎ పి డి వేణుగోపాల్, ఎంపిక చేయబడిన మండలాల కు సంబంధించిన ఎండిఓ లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పంచాయతీరాజ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు..



# విజయవాడలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర.





### పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు

**ఎన్టీఆర్ జిల్లా , బ్యూరో చీఫ్ జూలై 16 నంది పత్రిక** విజయవాడభవానీపురంలోని సితార గ్రౌండ్స్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జూలై 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జగన్నాథ స్వామివారి దర్శనం చేసుకుంటారు. శ్రీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి, వేదమంత్రాలు, భజనలు, హరినామ సంకీర్తనల నడుమ సితార గ్రౌండ్స్ నుంచి రథయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం సాయంత్రం పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని లాగి రథయాత్రలో పాల్గొని భక్తులతో కలిసి హరినామ సంకీర్తనలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు గారు మాట్లాడుతూ, శ్రీ జగన్నాథ రథయాత్ర భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి, సామరస్యం, సద్భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు. భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేశారు.






# వికసిత భారత్ - 2047 కలను సాకారం చేసేందుకు

# రైతన్నలు భాగస్వామ్యం అత్యంత కీలకం.






**దేశానికి వెన్నెముఖ రైతన్న,**

**చిరునవ్వులు చిందిస్తేనే దేశం,**

**రాష్ట్రాలు అభివృద్ధిలో పయనిస్తాయి.**

**పోలవరం ప్రాజెక్టు ప్రజలు, రైతులు**

**కలను సాకారం చేసేందుకు**

**బిజెపి ప్రత్యేక దృష్టి.**

**మొత్తం పోలవరం ప్రాజెక్ట్ పనులు**

**89 శాతం పూర్తి అయ్యాయి..**

**గత ప్రభుత్వం 5 ఏళ్లలో 2 శాతం**

**పనులు చేస్తే , కూటమి ప్రభుత్వం 2**

**ఏళ్లలో 15 శాతం పూర్తిచేసింది**

**పోలవరం ప్రాజెక్టు పరిశీలన**

**అనంతరం అధికారులతో సమీక్ష.**

**మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి**

**భూపతిరాజు శ్రీనివాస వర్మ ...**


**ఏలూరు/పోలవరం బ్యూరో చీఫ్, జూలై 16: నంది పత్రిక** పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తిచేసి రాష్ట్ర ప్రజలు, రైతులకు దశాబ్దాల కలను నిజం చేస్తామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. కేంద్రమంత్రితో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్, శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, అనవర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అదోని ఎమ్మెల్యే డా.పి.వి. పార్థసారథి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే యన్.ఈశ్వర రావు, విశాఖపట్నం ఎమ్మెల్యే వి.విష్ణుకుమార్ రాజు, ఇరవై సూత్రాల కార్యక్రమం ( వికసిత్ భారత్- స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్) అమలు చైర్మన్ లంకా దినకర్, ఏపి ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, తెలుగుభాషా అకాడమీ చైర్మన్ రాయపాటి డేవిడ్ విల్సన్, ఇంజనీరింగు బృందం, వివిధ శాఖలు అధికారులతో పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా పోలవరం ప్రగతి పనులను ఇంజనీరింగు బృందం వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో గోదావరి జలాలు స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందే నీటిని విడుదల చేసి అక్కడే అఖండ హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పోలవరం పనులు పురోగతినీ ఇకపై ప్రతి నెల ప్రజలకు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 36 ప్రాజెక్టులు 3 ఏళ్లతో పూర్తి చేసి రాష్ట్రానికి త్రాగునీరు, సాగునీరు మరియు పరిశ్రమలకు పుష్కలంగా నీరు అందించి రాష్ట్రాన్ని కరువురహితం చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు జిల్లాలకు భారీ ప్రయోజనం కలుగుతుందని, 7.2 లక్షలు ఎకరాలకు కొత్తగా సాగునీరు అందుతుందని అన్నారు. 23.5 లక్షలు ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, 28.5 లక్షలు మందికి తాగునీరు అందించవచ్చని వివరించారు. 23.44 టీఎంసీలు నీటిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకోవచ్చని, జలవిద్యుత్తు ప్రాజెక్టు పూర్తయితే 960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని తెలిపారు. నిర్వాసితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని అన్నారు. ప్రాజెక్టులు నిర్మాణానికి స్థలదాతలు త్యాగం స్ఫూర్తిదాయకం అన్నారు. గతంలో పరిహారం విషయంలో అనేక ఫిర్యాదులు వచ్చేవని, కూటమి ప్రభుత్వంలో అటువంటి పరిస్థితులు లేవన్నారు. ఒక ప్రాజెక్టు వల్ల కొందరు లాభపడితే మరికొందరు నష్టపోతారని, నష్టపోయిన వారికి న్యాయం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత అన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించే ముందు రాష్ట్ర ప్రభుత్వం రూ 4,730 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ఫేజ్-1 పనులకు కేంద్ర ప్రభుత్వం రూ 30,436 కోట్లకు ఆమోదం తెలిపిందని, గత రెండేళ్లలోనే కేంద్రం ప్రభుత్వ రూ 8,300 కోట్లు విడుదల చేసిందన్నారు. 22,058 నిర్వాసిత కుటుంబాలకు రూ 2,250 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉందని, ఇంటిస్థలం కొనుగోలు చేసుకునే వారికి అదనంగా రూ 2 లక్షలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు ప్రజలు, రైతులు దశాబ్దాలు కోరిక అన్నారు. వచ్చే ఏడాది మార్చితో ఫేజ్- 1 పూర్తవుతుందని,అనంతరం వెంటనే ఫేజ్- 2 పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఉత్తరాంధ్ర సుజల శ్రవంతి ద్వారా అనకాపల్లికి, ఆపై విశాఖకు గోదావరి జలాలు అందించి, తర్వాత గోదావరి-నాగావళి అనుసంధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.యన్.మాధవ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 వసంతాలు, కూటమి ప్రభుత్వం రెండు ఏళ్ళ కాలంలో అభివృద్ధి కార్యక్రమాలు సర్వవేగంగా జరుగుతున్నాయని అన్నారు. నరేంద్రమోడీ వరంతో, పోలవరం పూర్తికి శ్రీకారం చుట్టారని, వచ్చే మార్చి 31వ తేదీకీ మొదటిదశ పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని అన్నారు. 2014 రాష్ట్ర విభజన తర్వాత ఎనిమిది ముప్పు గ్రామాలను కూడా పోలవరానికి విలీనం చేశామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నూటికి నూరుశాతం నిధులు సమకూర్చి, రెండేళ్లలో రూ 8,300 కోట్లు నిధులు విడుదల చేసామని, ఇంకా నిధులు సమకూర్చుటకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గండి పోచమ్మ ఆలయాన్ని సందర్శించామని, ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు. అమ్మవారి దయవలన ఈ ప్రాంతంలో ఎటువంటి గండి పడలేదని, ఈప్రాంత ప్రజలు చెప్పడంతో మాకు ఎంతో సంతోషం కలిగిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో ప్రాజెక్టులు సందర్శనలు చేసి, పూర్తి నివేదికలు అందించాలని ఆదేశాలతో ఈరోజు పోలవరం సందర్శించామని అన్నారు. ఊహించిన దాని కన్నా ఎక్కువగా పనులు జరుగుతున్నాయని మాకు ఎంతో సంతృప్తి కలిగిందని అన్నారు. సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు & ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, రంపచోడవరం ఐటిడిఏ పీవో యస్.ప్రశాంత్ కుమార్, ఇంజనీరు ఇన్ చీఫ్ కె.నరసింహా మూర్తి, పోలవరం ఇరిగేషన్ యస్ఇ ఆర్.రామచంద్రరావు, ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఎ పివో కె.రాములు నాయక్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ముళ్ళపూడి రేణుక, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బొల్లిన నిర్మల కిషోర్, రాష్ట్ర బిజెపి ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ యన్. మధు కుమార్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షులు సి.హెచ్.విక్రమ్ కిషోర్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఐనంపూడి శ్రీదేవి, మెగా ప్రతినిధులు, ఇంజనీరింగు బృందం, అధికారులు, బిజెపి నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## తమ సొంత నిధులు

## రూ.3లక్షలతో శానిటేషన్ పనులు

**నూజివీడు మున్సిపాలిటీ వార్డుల్లో జరుగుతున్న శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్**

**పనుల పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు బ్యూరో చీఫ్ జూలై:16 నంది పత్రిక** నూజివీడు పట్టణంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో నూజివీడు మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది అదనంగా 65మంది శానిటేషన్ వర్కర్లు, మరియు ఆరు ట్రాక్టరు ఏర్పాటు చేసి గురువారం ఉదయం: 6 గంటల నుండి గురువారం అర్ధరాత్రి సమయం వరకూ జరుగుతున్న శానిటేషన్ పనులు పర్యవేక్షించిన రాష్ట్ర మంత్రి,మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు పట్టణాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దాలని సంక్షల్పంతో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ కు 6ట్రాక్టర్లకు మరియు అదనంగా 65 మంది వర్కర్లను అయ్యే పూర్తి ఖర్చు నా సొంత నిధులతో ఈ ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ డ్రైవ్ లో నిర్వహించే శానిటేషన్ పనుల నిర్వహణ పర్యవేక్షణకు ఒక్కొక్క వార్డులో ఒక్కొక్క సచివాలయ సిబ్బందిని మరియు శానిటేషన్ మేస్త్రీని అదనపు వర్కర్లను పర్యవేక్షణకు ఏర్పాటు చేసినట్లు మంత్రివర్యులు తెలియజేశారు.నగరంలో ఉన్న కాలి స్థలాలను ఎస్సెన్ష్ భూములు శుభ్రం చేసి పార్కులను ఏర్పాటు చేస్తామన్నారు. శిథిలావ్యవస్థలో ఉన్న భవనాలు గుర్తించి వాటిని మఱమ్మత్తులు చేసి ఆధునిక భవనాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు అదేదించారు.పట్టణంలో అన్ని వార్డుల్లో పూర్తిగా శానిటేషన్ చేసి ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.పట్టణంలో మురుగు చెత్త, నిల్వలు ఉండకూడదని ఎప్పటికప్పుడు తరలించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మున్సిపల్ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో మళ్లీ కరోనా కలకలం...

## నలుగురి మృతి


**ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ వెలుగు చూసిన కరోనా కేసులు**

**జూన్ 26 నుంచి జులై 16 వరకు 12 పాజిటివ్ కేసులు, నలుగురి మృతి**

**కడప, విశాఖ, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో కేసుల గుర్తింపు**

**అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులకు ఆరోగ్య శాఖ ఆదేశం**

**ఆసుపత్రుల్లో మందులు, ఆక్సిజన్ సిద్ధం చేయాలని సూచన**



ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొత్తగా కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదవడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. తక్షణమే అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే, జూన్ 26వ తేదీ నుంచి జులై 16 వరకు రాష్ట్రంలో మొత్తం 12 కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులను కడప, విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో గుర్తించారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ కేసుల్లో నలుగురు మరణించినట్లు ఆరోగ్య శాఖ వర్గాలు ధ్రువీకరించాయి. మిగిలిన బాధితుల్లో ముగ్గురు ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉండగా, ఇతరులు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కరోనా లక్షణాలు కనిపించిన వారికి వెంటనే పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, టెస్టింగ్ కిట్లు, ఆక్సిజన్ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చింది. ప్రస్తుతానికి కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు.

# వీసైబర్ నేరాలే అతిపెద్ద సవాలు డీజీపీ సి.వి. ఆనంద్

**- సైబర్ నేరాలను నియంత్రించకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవు**

**- సైబర్ మోసాలతో కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి.. జీవితకాల సంపాదన కోల్పోతున్నారు**

**- తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుపై డీజీపీ సమగ్ర సమీక్ష**

**ఆధారిత కాల్ సెంటర్, సైబర్ ల్యాబ్‌లు, సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్, డిజిటల్ ఫోరెన్సిక్ విభాగాలను పరిశీలించిన డీజీపీ**

**- సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించి దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలి**

**హైదరాబాద్, బ్యూరో చీఫ్ జూలై 16: నంది పత్రిక** తెలంగాణలో సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు వేగవంతమైన సేవలు, సాంకేతిక సామర్థ్యాల పెంపు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపడుతున్న కార్యక్రమాలపై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, ఐపీఎస్ సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలోని సైబర్ ల్యాబ్, సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ ఓ సి) సెంట్రల్ మానిటరింగ్ యూనిట్, సోషల్ మీడియా యూనిట్, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, డిజిటల్ ఫోరెన్సిక్ యూనిట్ తదితర విభాగాలను సందర్శించి వాటి పనితీరు, సాంకేతిక సామర్థ్యాలు, దర్యాప్తు విధానాలు, ఆధునిక సాంకేతికత వినియోగాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ తో పాటు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల తాజా ధోరణులు, దర్యాప్తు విధానాలు, కృత్రిమ మేధస్సు (ూ×) వినియోగం, బాధితులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై డీజీపీకి వివరించారు.

**ఆధారిత కాల్ సెంటర్ పనితీరుపై డీజీపీ ప్రశంసలు** సమీక్షలో భాగంగా డీజీపీ స్వయంగా ూ× ఆధారిత సైబర్ కాల్ సెంటర్ పనితీరును పరిశీలించారు. “నేను సైబర్ మోసంలో డబ్బులు కోల్పోయాను“ అని బాధితురాలు చెప్పగానే ూ× వ్యవస్థ వెంటనే స్పందించి, ఆమెకు ధైర్యం చెబుతూ పేరు, ప్రాంతం, సమీప పోలీస్ స్టేషన్, సంఘటన వివరాలను సేకరించింది. అదే సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఆటోమేటిక్‌గా సమాచారం చేరే విధానాన్ని డీజీపీ పరిశీలించి అభినందించారు. ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ూ× ఆధారిత సేవలను విస్తరించాలని అధికారులకు సూచించారు.

**సైబర్ నేరాల నియంత్రణలో ఫలితాలు** సమీక్ష సందర్భంగా అధికారులు వెల్లడించిన గణాంకాల ప్రకారం, 2025లో తెలంగాణలో సైబర్ నేరాల వల్ల రూ.1,524 కోట్ల ఆర్థిక నష్టం నమోదైనప్పటికీ, 2024తో పోలిస్తే ఆర్థిక నష్టాల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. అదే విధంగా సైబర్ ఫిర్యాదులు 91,369కు పరిమితమవడంతో ఫిర్యాదుల్లో కూడా 3 శాతం తగ్గుదల నమోదైంది.నేరస్తుల ఖాతాల్లోని నిధులను నిలిపివేసే పి ఓ హెచ్ మొత్తం రూ.255 కోట్ల నుంచి రూ.279 కోట్లకు పెరగగా, పి ఓ హెచ్ శాతం 9 శాతం నుంచి 12 శాతానికి పెరగడం బాధితుల సొమ్ము రక్షణలో తెలంగాణ సాధించిన పురోగతికి నిదర్శనమని అధికారులు వివరించారు.

**సైబర్ నేరాల్లో రికవరీ లో రికార్డు ..** 2025లో దేశవ్యాప్తంగా నమోదైన 49,620 సైబర్ ఎఫ్ ఐ ఆర్ లో తెలంగాణలోనే 21,639 ఎఫ్ఐఆరు నమోదయ్యాయి. అంటే దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం సైబర్ ఖీ×=లలో 44 శాతం తెలంగాణ నుంచే నమోదయ్యాయి. దీంతో సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.అలాగే రూ.75 లక్షలకు పైగా నష్టం కలిగిన కేసుల్లో 78 శాతం, రూ.1 లక్షకు పైగా నష్టం ఉన్న కేసుల్లో 56 శాతం ఖీ×= కన్వర్షన్ రేటు నమోదు కావడం రాష్ట్ర పోలీసుల సమర్థవంతమైన చర్యలకు నిదర్శనమని అధికారులు వివరించారు.

**సైబర్ నేరాల వల్లే అత్యధిక ఆర్థిక నష్టం** 2025లో రాష్ట్రంలో నమోదైన 86,177 ప్రధాన నేరాల ఎఫ్ ఐ ఆర్ లో 21,639 సైబర్ నేరాలకు సంబంధించినవే. అంటే ప్రతి నాలుగు ప్రధాన నేరాల ఎఫ్ ఐ ఆర్ లలో ఒకటి సైబర్ నేరానిదే. ఇతర ప్రధాన నేరాల వల్ల రూ.207 కోట్ల ఆర్థిక నష్టం జరగగా, సైబర్ నేరాల వల్ల రూ.1,524 కోట్ల నష్టం సంభవించింది. అంటే ఇతర ప్రధాన నేరాల కంటే దాదాపు ఏడు రెట్లు అధిక ఆర్థిక నష్టం సైబర్ నేరాల వల్లే జరుగుతోందని అధికారులు తెలిపారు.

**సైబర్ నేరాలే భవిష్యత్‌లో అతిపెద్ద సవాలు డీజీపీ** సమీక్ష సమావేశం లో డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, తాను డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదట సందర్శించిన ప్రత్యేక విభాగాల్లో జూూ+ాజు ఒకటని, ఇప్పుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరును పరిశీలించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర భద్రతలో ఈ రెండు విభాగాలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు.సైబర్ నేరాలు వేగంగా రూపాంతరం చెందుతున్నందున కొత్త ఆలోచనలు, కృత్రిమ మేధస్సు (ూ×), ఆధునిక సాంకేతికత, డేటా అనలిటిక్స్ వినియోగిస్తూ ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న జాతీయ పనితీరు సూచికల్లో తెలంగాణ మరింత మెరుగైన స్థానం సాధించే అవకాశం ఉందని, అందుకు సాంకేతిక వ్యవస్థలను నిరంతరం అప్‌డేట్ చేసుకోవాలని అన్నారు.ప్రస్తుతం గ్రేహౌండ్స్, ఆక్టోపస్ వంటి ప్రత్యేక బలగాల పునర్వ్యవస్థీకరణతో పాటు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన ప్రత్యేక విభాగాల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. అవసరమైతే మానవ వనరులను సమర్థంగా వినియోగించి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.ఇటీవలి కాలంలో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లు, డిజిటల్ ఫైనాన్షియల్ మోసాలు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్న డీజీపీ, ఇప్పుడే వీటిని సమర్థంగా నియంత్రించకపోతే భవిష్యత్‌లో మరింత తీవ్రమైన సమస్యలు, పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.“సైబర్ నేరాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. జీవితాంతం కూడబెట్టుకున్న పొదుపులను ఒక్క క్షణంలో కోల్పోతున్నారు. భవిష్యత్‌లో నేరాల స్వరూపం ప్రధానంగా సైబర్ నేరాల చుట్టూనే తిరుగుతుంది. అందువల్ల ప్రతి పోలీసు అధికారి సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించి, సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి“ అని డీజీపీ సి.వి. ఆనంద్ సూచించారు.తెలంగాణను సాంకేతికత ఆధారిత సైబర్ పోలీసింగ్‌లో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని, వేగవంతమైన స్పందన, ప్రజల్లో విస్తృత అవగాహన, సమర్థవంతమైన దర్యాప్తు ద్వారా సైబర్ నేరాల నియంత్రణలో అగ్రస్థానాన్ని నిలబెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలు సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని, ూౄూలు, పాస్‌వర్డ్లు, బ్యాంకు వివరాలు, ఇతర ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో పంచుకోవద్దని తెలంగాణ పోలీసులు మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీ ఎస్ తో పాటు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్, ఎస్పీలు హర్షవర్ధన్, సాయి , డీఎస్పీలు , సీఐలు , తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.










# దేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత



**అమరావతిలో రథయాత్ర నిర్వహించడం ముదావహం**

**రథయాత్రలో రథాన్ని లాగిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, పోలవరం పూర్తి చేస్తామని ప్రకటన**

**ఆధ్యాత్మిక చింతన జీవితంలో భాగం కావాలని పిలుపు**

భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం చంద్రబాబు, ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ప్రతిఏటా ఇక నుంచి జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అలాంటి కార్యక్రమాన్ని అమరావతిలోనూ చేపట్టడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు. అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగన్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్‌లు చక్కగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25 వేలకు పైగా పాఠశాలలు, అంగన్‌వాడీల్లో ఆహారం అందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున 500 కోట్ల మందికి ఆహారం అందించడం అరుదైన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా ప్రతిరోజూ 1.80 లక్షల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహారం అందిస్తోందని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని, సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం సమాజంపై పడుతోందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. దీని కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాలు వంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. మన జీవితాల్లో ఒత్తిడి దూరం కావాలంటే ఆధ్యాత్మికత ఒక్కటే మార్గమని ఆయన పేర్కొన్నారు. మైక్రో ఫ్యామిలీలు కాకుండా ఉమ్మడి కుటుంబాలు ఉండాలని, అదే భారతీయ సంప్రదాయమని చెప్పారు. సమస్యలను, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనేలా ఆధ్యాత్మిక మార్గంలో మనల్ని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించామని సీఎం చంద్రబాబు తెలిపారు. సమాజం మొత్తాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలే దేవాలయాలని, వాటి ఆధ్యాత్మిక శోభకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. నాణ్యమైన జీవనం లేకపోతే ఎంత సంపద ఉన్నా నిరర్థకమని గుర్తించాలని సూచించారు. భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఇస్కాన్ వంటి సంస్థలతో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేసి ఏపీ ప్రజలకు మేలు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్నాథ స్వామి రథయాత్ర తలపెట్టగానే అమరావతిలో వర్షం కురిసి చల్లని వాతావరణం ఏర్పడిందని అన్నారు. ఆ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

















# దేశంలో డీ లిమిటేషన్ రాజకీయాలు !

మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సీపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com